
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
బుధవారం 31 డిసెంబర్ 2025
పేజీలు 12



# గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపడంపై ఎమ్మెల్యే భావోద్వేగం

### ఈ పాపం మీకు ఊరికే పోదు... పాలాభిషేకం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఘనచరిత్ర కలిగిన గూడూరు నియోజకవర్గ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన పాపం మీకు ఊరకే పోదని రానున్న తరాలు కూడ మీకు గుణపాఠం చెపుతారని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం గూడూరు గడియార స్థంభం వద్ద జెఏసి ఆద్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం గూడూరు నియోజకవర్గాన్ని విభజించినప్పటి నుంచి తన పంథా ఒకటేనని గూడూరును నెల్లూరు కలిపే వరకు పోరాటం సాగిస్తానని పేర్కొన్నట్లు తెలిపారు. తమ అధినాయకులు మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి గూడూరు ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన నాటి నుంచి కుక్కలు



చింపిన విస్తరిలా మార్చిన గత ప్రభుత్వ పాపాలను ప్రక్షాళన చేయడం లోనే తల మునకలై ఉన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాహంతో రాష్ట్రం ఇంత ఘోరంగా తయారైనా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్లుగా భావించి ముందుకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గాన్ని ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా విభజించినా ఆ నాయకులకు చీమ కుట్టినట్లు కూడ లేదని కనీసం ప్రజల ముందుకు వచ్చే ధైర్యం లేదన్నారు. నాలుగు సంవత్సరాలు పైగా మిగతా 2లో



## వైభవంగా స్వర్ణరథోత్సవం

8 లో



## నూతన సంవత్సర వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ప్రశాంత వాతావరణంలోనే వేడుకలు జరుపుకోవాలి
జిల్లా ఎస్పీ తుషార్ డూడి



## తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక పరిశీలనలు

8 లో

# జిల్లాలో యూరియా కొరత లేదు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

జిల్లాలో యూరియా సమృద్ధిగా లభ్యమవుతుందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళారం స్థానిక కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వ్యవసాయ అధికారులతో జాయింట్ డైరెక్టర్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, యూరియాను త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిత్తూరు జిల్లాలో రబీ 2025 - 26 గాను, పంటలకు అవసరమైన 20,183 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేయడమైనదని, అక్టోబర్ నుండి డిసెంబర్ నెల వరకు మిగతా 2లో



# సూపర్ సిక్స్‌తో ఎన్నికల హామీలను అమలు చేశాం

- 2025లో ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇటు సంక్షేమం.. అటు అభివృద్ధి పనులు వేగవంతం
- భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు.. ఏపీకి పూర్వ వైభవం..
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెదేపా నూతన అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి

4 లో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన "సూపర్ సిక్స్" పథకాలు సూపర్ హిట్‌గా నిలిచాయని, ఎన్నికల హామీలను అమలు చేశామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెదేపా నూతన అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి చెప్పారు.

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**



## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 56వ ఆవిర్భావ నోత్సవ వేడుకలు ఎస్వీయూలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ప్రకాశం భవన్ ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వర్సిటీల కో కన్వీనర్ అశోక్, జిల్లా అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ 1970లో కేరళ రాష్ట్రం త్రివేంద్రం



జిల్లాలో అనేకమం విద్యార్థుల త్యాగాల ఫలితంగా ఎస్ఎఫ్ఐ సంఘం ఏర్పడిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై విద్యార్థులను ఐక్యం చేస్తూ నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రూ.6,400 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాతేశ్వరి, వినోద్, తేజ, రెడ్డి కుమార్, యూనివర్సిటీ గరాల్స్ కన్వీనర్ లక్ష్మి, నాయకులు తిరుమలేష్, చక్రి, మేఘన, పవన్, అనురాధ, మంజుల, సింధు, షేక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాంపస్ డ్రైవ్ ఎస్‌డిహెచ్‌ఆర్ ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని ఎస్‌డిహెచ్‌ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం పలు ఎంఎన్‌సి కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్లో 55 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఏ.ఉష తెలిపారు.



ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ డీవీఎస్ చక్రవర్తి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా అకడమిక్ విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో తమ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు వందశాతం ఉద్యోగాలు తప్పనిసరిగా లభిస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశికి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం వికృతమాలలో ఉన్న సంతాన సంపద వెంకటేశ్వర స్వామిఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం తెల్లవారుజాము నుండే భక్తులు తండోపతండాలుగా స్వామివారిని భక్తిశ్రద్ధలతో వైకుంఠ ద్వార దర్శనంతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు



కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ దగ్గరుండి గత మూడు రోజుగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. బుధవారం కూడా వైకుంఠ ద్వార దర్శనాన్ని కొనసాగించనున్నట్లు ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ చెప్పారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వికృతమాలలో వెలసిన సంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయములో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు తెల్లవారుజామునుండే శ్రీవారికి ప్రారంభం అయ్యాయని వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లు దగ్గరుండి చేశామన్నారు. గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా వైకుంఠ ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నామని భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా స్వామివారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలను అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు రెండు రోజులపాటు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం కమ్మ గుట్టపల్లె లక్ష్మీ సమేత నరసింహ స్వామి ఆలయంలో జరిగిన వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి తన సతీమణి రేణుకా రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఏర్పాటుచేసిన ప్రత్యేక హోమం, స్వామివారి



కల్యాణోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని పూజలు నిర్వహించారు. ఇలా ఉండగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారం ద్వారా ప్రవేశించి స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం అర్చకులకు వస్త్రదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాలల్లో జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, మురళీ మోహన్ లతో పాటు టీఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి యువరాజులు నాయుడు, చుడా ఛైర్మన్ కటారి హేమలత, కాణిపాక ఆలయ ఛైర్మన్ మణి నాయుడు, పలమనేరు బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న, జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ చౌదరి, సీనియర్ నాయకులు వసంత్ కుమార్, ఆర్టీ ప్రసాద్, బాబునాయుడులతో పాటు జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపడంపై ఎమ్మెల్యే భావోద్వేగం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు, వివిద వర్గాల ఉద్యోగుల మనోవేదన ఊరికే పోదన్నారు. నియోజకవర్గాన్ని నెల్లూరులో కలిపే వరకు పోరాటం చేస్తానని అవసరమైతే రాజకీయాల నుంచి వైదొలుగుతానని ప్రకటిస్తే దాన్ని చిలవలు పలవలు చేసి తమ స్వలాభం కోసం వాడుకొనేందుకు ప్రయత్నించారని విమర్శించారు. నియోజకవర్గాన్ని విభజిస్తే స్థాని కుడైన తనకు తెలుసని ఆ భాద ఎక్కడి నుంచో వచ్చే వాళ్లకు ఏమి తెలుస్తుందన్నారు. తానున్నా లేక పోయిన నియోజకవర్గ ప్రజలు తనను కల కాలం గుర్తించుకుంటారని... అదే విధంగా ఇక్కడ ఎవ్వరైనా స్థానికులకే పట్టం కట్టాలని వచ్చి పోయేవాళ్లకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజల మనోభావాలను ప్రభుత్వానికి తెలిచేలా జెఏసి సాగించిన పోరాటాన్ని కొనియాడారు. పార్టీలకు అతీతంగా జెఏసి పోరాటం నిర్వహించిన తీరు బాగుందన్నారు. వాళ్లు తప్ప మిగిలిన అన్ని పార్టీలు వర్గాలు ఈ పోరాటానికి కలసి సంఘీభావం తెలియ చేయడం నెల్లూరుతో తమకున్న అవినాభావ సంబంధాన్ని అధిష్టానం గుర్తించి తిరిగి నెల్లూరులో చేర్చేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వాకాడు, చిట్టమూరు మండలాలు తిరుపతి జిల్లాలోకి వెళ్లినా నియోజకవర్గం గూడూరేనని గుర్తు చేశారు. రెండు మండలాల అభివృద్ధి తనకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. కొందరు తమ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్‌పై లేనిపోని అభాండాలు వేశారని ఆయన సహకారంతోనే



తిరిగి నెల్లూరు జిల్లాలో కలవగలిగినట్లు పేర్కొన్నారు. జెఏసి కన్వీనర్ దశరథరామిరెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు, వ్యాపారులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, వివిధ విద్యార్థి సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబుకు పాలాభిషేకం నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, గుండాల లీలావతి, మట్టం శ్రావణి, అబ్దుల్‌రహీమ్, ఇశ్రాయేల్‌కుమార్, మస్తాన్‌నాయుడు, చంద్రమౌళి నాయుడు, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, యశ్వంత్, కుమార్‌యాదవ్, చిరంజీవి, సుప్రజ, ఓడూరు శైలజ, పట్టాభిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, మధుయాదవ్, దారా సురేష్, చిట్టమూరు మాజి జెడ్పీటిసి భారతమ్మ, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

(మొదటిపేజీ తరువాయి)

చిత్తూరు జిల్లాలో మొత్తం 5,747 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 6753 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది ఈ డిసెంబర్ ఆఖరికి ఇంకనూ 500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నది. 01.10.2025 నుండి 18.12.2025 వరకు జిల్లాలో మొత్తం 4712 మెట్రిక్‌టన్నుల యూరియా విక్రయాలు జరిగినవి. 20.12.2025 నాటి నుండి రాబోయే 11 రోజులకు గాను 120 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రస్తుతం 1558 మెట్రిక్ టన్నుల యూరియాను,ఆర్.ఎస్.కెలలో, మార్క్ఫెడ్ గోదాములలో, రిటైల్, హోల్ సేల్, మరియు కో ఆపరేటివ్ సొసైటీలలో కంపెనీ గోదాములలో ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు..జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని, దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు ఉత్పత్తి చేయుచున్నదన్నారు. అలాగే విదేశాల నుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తి కరంగా ఉన్నవన్నారు. కనుక రాబోయే పంట కాలంలో కూడా యూరియాకు ఎటువంటి కొరత లేకుండా చూసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నూతనంగా రూపొందించిబడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా, నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడమైనదని, ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తా పై ముద్రించిన ఎం.ఆర్.పి ధరలను చూసుకుని, దాని ప్రకారము పైకము చెల్లించి, తప్పని సరిగా డీలరు నుండి రసీదు పొంద వలసినదిగా ఆదేశించారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎరువులను మళ్లింపుచేసినా, ఎంఆర్‌పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన ఎడల, వారి యొక్క లైసెన్స్‌లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సీనియర్ ఆఫీసర్లు తరచూ ఆర్ ఎస్‌కెలను సందర్శించి 15 రోజుల్లో నివేదికను సమర్పించాల న్నారు. యూరియా ఒకచోట నుండి ఇంకోచోటకి స్టాక్ ఎప్పుడు వస్తుందని ఎప్పుడు పంపిణీ చేయడం జరుగుతుందో వాటి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. అన్ని రైతు సేవ కేంద్రాలలో రోజువారీగా యూరియా నిల్వల వివరాలు ప్రదర్శించాలన్నారు. యూరియా నిల్వలు మరొక రెండు నెలలకు సరిపోతాయన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి ప్రతికూల వార్తలు వస్తున్నాయని వాటిని పరిశీలించి పరిష్కరించాలన్నారు. అన్ని మండలాల వ్యవసాయ అధికారులు వారికి ఎంత యూరియా అవసరమో కలెక్టర్‌కి తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత, వ్యక్తి అరెస్ట్

**గుడిపాల మేజర్‌న్యూస్:** బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేపై రేషన్ బియ్యం అక్రమ రవాణా బట్టబయలు - 250 కిలోల బియ్యం, తమిళనాడు నుంచి ఏపీకి మోటార్ సైకిల్‌పై అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు ఈ రోజు మాకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమిళనాడు నుండి ఆంధ్రప్రదేశ్ వైపు తమిళనాడు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసింది. దీనితో అప్రమత్తమైన అధికారులు సిబ్బందితో కలిసి ఉదయం 11.30 గంటల సమయంలో బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేలోని రెట్టగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి పై నిఘా ఏర్పాటు చేశారు. అదే సమయంలో కమ్మతిమ్మేపల్లి వైపు నుండి స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌పై వస్తున్న ఒక వ్యక్తి ముందు భాగంలో ఒక బ్యాగు, వెనుక భాగంలో రెండు గోనె సంచీలు తీసుకెళ్లడం గమనించి అతడిని ఆపి విచారించారు. తన పేరు అరుణ్ (మాపాక్షి) అని చెప్పిన వ్యక్తి వద్ద ఉన్న సంచీలను తనిఖీ చేయగా అందులో తమిళనాడు రేషన్ బియ్యం ఉన్నట్లు నిర్ధారణ అయింది. అధికారులు విచారించగా, గత సుమారు ఒక సంవత్సర కాలంగా తమిళనాడులోని వెల్లిమల ప్రాంతంలో ఇండ్ల వద్ద కేజీకి ?10 చొప్పున రేషన్ బియ్యం కొనుగోలు చేసి, వాటిని మాపాక్షి, గంగాసగరం, చిత్తూరు ప్రాంతాల్లోని హోటళ్లకు కేజీకి ?20 చొప్పున అమ్ముకుంటున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద ఉన్న 250 కిలోల రేషన్ బియ్యంతో పాటు అక్రమ రవాణాకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి, అతనిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వం పేదలకోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. ఇలాంటి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఎవరైనా రేషన్ బియ్యం దుర్వినియోగానికి పాల్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి" అని గుడిపాల ఎస్సై రామ్మోహన్ హెచ్చరించారు.





## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం సూర్యా దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత లక్కమనేని మధుబాబు మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలు ప్రచురించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ నాయుడు, కేశవ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే థామస్ పర్యటన



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ బుధవారం వెదురుకుప్పం మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు వెదురుకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి తెలిపారు. మండలంలోని ఆళ్ల మడుగు హరిజనవాడలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్లను పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా ఆళ్లమడుగు హరిజనవాడలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభించనున్నారు. ఆళ్లమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోరు మోటారు ప్రారంభోత్సవం, సిసి రోడ్డు ను ప్రారంభించనున్నారు అగిచేనుపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, అగ్గిచేనుపల్లి లో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. అగ్గి చేనుపల్లి హరిజనవాడలో పీఎంజీవై నిధులతో బోరు మోటారు పైపులైను వీధి దీపాల ప్రారంభోత్స కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో జరగనున్న నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొనాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఉదయాన్నే భక్తులు తలస్నానాలు ఆచరించి దేవాలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. మండలంలోని శ్రీ కొండమల్లేశ్వర స్వామి ఆలయం, వన వేణుగోపాలస్వామి ఆలయం, సిద్దేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న ఆలయాలు భక్తులతో సందడిగా నిండిపోయాయి. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



**నగరి, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనం పై దూసుకెళ్లిన టిప్పర్ లారీ..వ్యక్తి మృతి చెందాడు. నుజ్జు నుజ్జైన వ్యక్తి శరీర తలభాగం, స్కూటర్ మృతుడు తమిళనాడు గొల్ల కుప్పం గ్రామానికి చెందిన చెంచుగాన్ వ్యక్తిగా గుర్తింపు నగరి రూరల్, ముడి పల్లి గ్రామపం చాయతీ సమీపంలోని ఏడు గట్లు వద్ద సంఘటన చోటుచేసుకుంది. మృతదేహం వద్ద బోరును విలపిస్తున్న కుటుంబ సభ్యులు..దీంతో ఆగ్రహంతో ఆందోళనకు దిగిన బంధువులు, గ్రామస్తులు సమాచారం అందుకున్న నగరి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నాయుడుపేటలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా నాయుడుపేట పట్టణం తో పాటు మండల పరిధిలోని ఆలయాల్లో భక్తుల గోవిందా గోవింద నామస్మరణతో మా ర్మోగాయి. వేకువ జాము నుంచి పలు దేవాల యాల వైకుంఠ ద్వారాలు తెరుచుకోవడంతో దేవాలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. తుమ్మూరులో వెలసి ఉన్న శ్రీ కరిమాణిక్య స్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవ స్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకదాశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చంద్రబాబునాయుడు కాలనీలోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోను వైకుంఠ ఏకాదశి పూజలను ఆలయ నిర్వాహకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను విశేష పుష్పాలు, విద్యుత్ దీపాలతో శోభయమానంగా అలంకరించారు. భక్తులు వేకువజాము నుంచి ఆలయాల వద్ద బారులు తీరి స్వామివార్లను వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు : ఎమ్మెల్యే అమర్



**పలమనేరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ట్రెండ్ మారిందని ఈ ఏడాదిలో గొప్ప విజయాలను సాధించి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలిచిందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. 2025 ఏడాది కూటమి ప్రభుత్వ విజయాలపై మంగళవారం ఆయన పలమనేరు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా,ఆటో డ్రైవర్ల సేవలో, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ పోస్టుల నియామకం,వంటి వాటిని దిగ్విజయంగా పూర్తి చేసామన్నారు. ఇక బాబు బ్రాండ్ తో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని ప్రపంచ దేశాలు ఆంధ్ర రాష్ట్రం వైపు చూసేలా గూగుల్ లాంటి పెద్ద కంపెనీలు ఈ ఏడాదిలో రాష్ట్రానికి వచ్చాయని వివరించారు.ఆర్థిక విధ్వంసం నుంచి అభివృద్ధి సంక్షేమం వైపు రాష్ట్రం నేడు పరుగులు తీస్తోందన్నారు. ఓవైపు రాజధాని ప్రాంత అభివృద్ధితో పాటు పోలవరం లాంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతంగా ఉందని మూలధన వ్యయం కూడా పెరిగిందన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ దేశంలోనే ఇతర రాష్ట్రాలకు దీటుగా సంక్షేమ అభివృద్ధిలో రాష్ట్రం రాణిస్తోండడం శుభపరిణామమన్నారు.దీనికి కూటమి ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూటమి పాలనలో ఏపీ దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ తన బ్రాండ్ ను సృష్టించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏదేమైనా 2025 ఏడాదిలో కూటమి ద్వారా ఏపీ గొప్ప విజయాలను సాధించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కూటమి నాయకులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు మంగళవారం కూటమి నాయకులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మదనపల్లి ను జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చారని, ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే పుంగనూరు నుండి చిత్తూరు కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లాలంటే 72 కిలోమీటర్లు కలదని ఇప్పుడు 25 కిలోమీటర్ల దూరంలోనే మదనపల్లి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సి వి రెడ్డి ,మాధవరెడ్డి ,దినేష్ ,రామకృష్ణంరాజు, రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ శమిపతి, మైనారిటీ నాయకులు షామీర్,ఇబ్రహీం,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి...

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:**



నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుతంగా, చట్టబద్ధంగా జరుపుకోవాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి సంవత్సరం వేడుకల పేరుతో కొంతమంది గుంపులుగా చేరి గోల చేయడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం, రాత్రివేళల్లో అల్లరి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన గుర్తుచేశారు. ఇటువంటి చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. రోడ్లు, జంక్షన్లు, పార్కులు, ఇతర ప్రజా ప్రదేశాలలో వేడుకలు నిర్వహించేందుకు అనుమతి లేదని తెలిపారు. అలాగే అనుమతి లేకుండా స్టేజీలు ఏర్పాటు చేయడం, డీజేలు పెట్టడం, మైక్‌ల ద్వారా అధిక శబ్ద కాలుష్యం కలిగించడం నిషిద్ధమని పేర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం అదనపు పోలీసు బలగాలతో పహారా ఏర్పాటు చేస్తున్నామని, రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు చేపడతామని తెలిపారు.

## సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన గురవారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఉమ్మడి చిత్తూరు జిల్లాలు గ్రంథాలయం చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన ప్రసూనాంబ శేష వస్త్రంతో సత్కరించి తీర్థం ప్రసాదాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మీరు నిరంతరం పార్టీకి అహర్నిశలు కృషి చేస్తూ ఉన్నావు ఇప్పుడు జిల్లా స్థాయిలో ముఖ్యమైనటు వంటి గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా నీకు అవకాశం ఇస్తున్నాం దానికి సంబంధించినటువంటి కష్టపడి పనిచేసే అటు ప్రభుత్వానికి పార్టీకి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సీనియర్ గా ఉండి నిరంతరం పార్టీ పనిచేసుకునే నీలాంటి బీసీలు చెందిన నీకు అవకాశం ఇవ్వడం జరిగింది అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని అని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులపై సమగ్రమైనటు వంటి వివరాలను వారికి అందజేయడం జరిగింది.

## రాష్ట్ర పోటీలకు ఎమరాల్డ్స్ విద్యార్థి ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఇటీవల ఎన్టీఆర్ జిల్లాలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీలలో ఎమరాల్డ్స్ ఇంటర్ విద్యార్థిని రుక్సర్ తబుస్సం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల డైరెక్టర్లు గిరిదర్ విశ్వనాథ్ విద్యార్థిని అభినందించారు. జిల్లా స్థాయి పోటీలలో డబుల్ హ్యాట్రిక్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక రావడం కళాశాలకు గర్వకారణం అన్నారు. రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు మునిరత్నం, జానకిరామ్, శ్రీనివాసులు నాదముని పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** అడవిబూదుగూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల హరిజనవాడ లోని విద్యార్థులకు పోతుగుంట విష్ణుసాయి జన్మదిన సందర్భంగా వారి సోదరులు పోతుగుంట యువతేజ ( యూ ఎస్ ఎ) పాఠశాలను విద్యార్థులకు అందరికీ భోజనం తినడానికి మండల విద్యాశాఖ అధికారి రాజారాం ద్వారా వంద స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోతుగుంట చిట్టిబాబు ఉపాధ్యాయులు నవీన్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జగదీష్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ

**పెద్దపంజాని, మేజర్ న్యూస్:** పెద్దపంజాణిలోని ఎరువుల దుకాణంపై ప్రత్యేక అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగిందని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపంజాణి మండల కేంద్రంలోని ఎం బి టి రోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ప్రత్యేక అధికారి ఏడిఏ సాలు రెడ్డి, ఏవో సునీల్ రెడ్డి ఈ ఆకస్మిక తనిఖీల్లో పాల్గొని రికార్డులు, ధరల పట్టిక సరిచూడడం జరిగిందన్నారు.



# సూపర్ సిక్స్‌తో ఎన్నికల హామీలను అమలు చేశాం

**2025లో ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన**

**ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇటు సంక్షేమం.. అటు అభివృద్ధి పనులు వేగవంతం**

**భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు.. ఏపీకి పూర్వ వైభవం**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెదేపా నూతన అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన "సూపర్‌సిక్స్" పథకాలు సూపర్ హిట్‌గా నిలిచాయని, ఎన్నికల హామీలను అమలు చేశామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెదేపా నూతన అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి చెప్పారు. మంగళవారం చిత్తూరులోని హెూటల్లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన షణ్ముఖ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, మోహన్ రాజ్ రాజేష్ కుమార్ రెడ్డి తదితరులు విలేకరులతో మాట్లాడారు. 2025లో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విజయాలను వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం పథకాలను అమలు చేసిందని, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఊపందుకున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి ఫలితంగా రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని, గత ప్రభుత్వ హాయంలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ ను కూటమి ప్రభుత్వం తిరిగి తెచ్చిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం రూ.10,090 కోట్లు చెల్లించామని, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందించామన్నారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైందన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం చేసినట్లు వివరించారు. దీపం-2 ద్వారా ఏడాదికి 3ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేసినట్లు వివరించారు. ఎన్టీఆర్ భరోసా, మత్స్యకార భరోసా, ఈ ఏడాది మైనారిటీ సంక్షేమా నికి రూ. 3,670 కోట్లు వ్యయం, మెగా డీఎస్సీ ముఖ్యమంత్రి తొలి సంతకం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్, విశాఖ ఐటీహబ్, డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన, క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు వేగవంతం, తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు ప్రారంభించామన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టాం, పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో 4,000కి.మీ. రోడ్లనిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్‌డిజిట్ గ్రోత్ 11.28శాతం పెరిగిన మూలధన వ్యయం, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణపూర్తి, గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో డిజిహెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలు చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై ఎమ్మెల్యేకి ఘన స్వాగతం

**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం గూడూరును నెల్లూరులో కలిపుతూ ప్రభుత్వం గెజిట్ ఇచ్చిన తర్వాత తిరుపతి నుంచి వస్తున్న ఎంఎల్ఏకి చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గూడూరును నెల్లూరులో కలిపిన ఆనందం నాయకులు, కార్యకర్తలు తమ చేతల్లో ప్రదర్శించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చడంతోపాటు, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఇక్కడ ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ తనకు చిల్లకూరు మండల నాయకులు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబుకు డ్రోన్ సాయంతో పాలాభిషేకం కార్యక్రమానికి తల మానికంగా నలిచింది. ఇంకా ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, రాష్ట్ర లైవ్‌స్టాక్ డైరెక్టర్ లీలావతి, జిల్లా తెలుగురైతు నాయకులు పట్టాభిరెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, చిల్లకూరు పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ కొండా రామచంద్రారెడ్డి ఎఎంసి డైరెక్టర్ సుప్రజ, బిసి సెల్ అధ్యక్షులు మేకల కుమార్‌యాదవ్, తిక్కవరం సర్పంచ్ సతీష్‌రెడ్డి, చాకన యశ్వంత్, ఆవుల ప్రభాకర్‌యాదవ్, త్రివిక్రమ్ భూపతి, మేగనూరు వెంకటకృష్ణయ్య, బెల్లంకొండ రాజేంద్ర, చెరుకూరు పద్మజ, ఓడూరు శైలజ, కీరవాణి, మూగ శంకరయ్య, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేటెస్ట్ డిజైన్లతో.. చక్కటి టేస్ట్..

**న్యూ ఇయర్ వేడుకల్లో ఆకర్షణీయమైన కేకుల సిద్ధం**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు న్యూ ఇయర్ విషెస్‌కు సరికొత్తగా ఇవ్వాలంటూ ఆలోచనలతో మండల కేంద్రమైన పెనుమూరులో శ్రీ పద్మావతి స్వీట్స్ అండ్ బేకరీ యాజమాన్యం సతీష్ కుమార్ రెడ్డి సరికొత్త డిజైన్లతో చక్కటి రుచికరమైన కేకులను తయారుచేస్తున్నారు. నూతన సంవత్సరం వేడుకల్లో వాట్సప్‌లో స్టేటస్లు పెట్టిన పెట్టకపోయినా... అయినవారికి విషెస్ చెప్పిన చెప్పకపోయినా... నూతన సంవత్సరం క్యాలెండర్ గోడకు తగిలించిన తగిలించకపోయినా... కేకులు మాత్రం కొనాల్సిందే.. మారుమూల ప్రాంతాల్లో అయినా యువతీ యువకులు న్యూ ఇయర్ సెలబ్రేషన్కు సరికొత్త హంగులుగా ఉన్న ఈ కేకులను కొనాల్సిందే. దీనితో బేకరీ యజమానులు లేటెస్ట్ డిజైన్ల తోపాటు.. రుచికరమైన టేస్ట్‌కు తగ్గ కేకులను తయారు చేస్తున్నారు. అందరికీ ఆకట్టుకునేలా సరికొత్త డిజైన్లతో కేకులు తయారు చేసి సిద్ధం చేస్తున్నారు. కస్టమర్ల అభిరుచి మేరకు అన్ని ఫ్లేవర్లలో , అన్ని అన్ని వెరైటీలలో సరికొత్త డిజైన్లతో కేకులను సిద్ధం చేస్తున్నారు. ప్రజల నుంచి మంచి ఆదరణ ఉంది. సాధారణ కస్టమర్లకు అనుగుణంగా ధరలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని బేకరీ యాజమాన్యం తెలిపారు.




**కేక్‌లకు పెరిగిన డిమాండ్...** రాబోవు నూతన సంవత్సరంకు వేడుకలకు డిమాండ్ పెరిగింది. బేకరీ యాజమాన్యం ట్రెండ్‌కు తగ్గట్లు కేకులను తయారు చేసే సిద్ధం చేస్తున్నారు.



# మండలంలో వైకుంఠ ఏకాదశి పూజలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తమ్మినపట్నం, కలవకొండ గ్రామాల్లోని వైష్ణవాలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తమ్మినపట్నం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శన ఏర్పాటు చేశారు. కోదండ రామస్వామి గరుడ వాహనంపై వైకుంఠ ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 7 గంటలకు స్వామి గరుడ వాహనంపై గ్రామ వీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఏర్పటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు తోలుబొమ్మలాట, కీలుగుఱ్ఱాలు, డప్పులతో, కోలాటాల నడుమ దేవదేవుడు విహరిస్తు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమములో దేవస్థాన చైర్మెన్ కోట సతీష్ యాదవ్, ఆలయ కార్యనిర్వాహక అధికారి వి గిరికృష్ణ మరియు దేవస్థాన పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా కలవకొండ గ్రామంలోని కొండపై వెలసి ఉన్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనంలో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఛైర్మెన్ కందల అర్చన, ఇఓ రవికృష్ణ, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



# నూతన సంవత్సర వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ

**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రజలు, మీడియా మిత్రులు, పోలీసు కుటుంబాలకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రజలు అందరూ చట్ట నిబంధనలను పాటిస్తూ నూతన సంవత్సరాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.



**31 రాత్రి నుంచి స్పెషల్ డ్రైవ్...** డిసెంబర్ 31 రాత్రి 10గంటల నుంచి తెల్లవారుజాము వరకు చిత్తూరు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద చెక్‌పోస్టులు, పికెట్లు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రధాన రోడ్లపై వేడుకలకు నిషేధం...** చిత్తూరు పట్టణంలోని ప్రధాన రోడ్లు, ఫ్లైఓవర్లపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషిద్ధమని ఎస్పీ స్పష్టం చేశారు. హెూటళ్లు, ఫంక్షన్ హాళ్లు, ప్రైవేట్ ప్రాంగణాల్లో వేడుకలు నిర్వహించాలంటే ముందుగా పోలీస్ శాఖ అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వేడుకల ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బాణసంచా, పేలుడు పదార్థాలకు పూర్తిగా నిషేధం విధించినట్లు ఎస్పీ తెలిపారు. బహిరంగ మద్యపానం, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ నిషిద్ధమన్నారు. సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలు చేసే వాహనదారులపై కఠిన చర్యలు ఉంటా యని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అభ్యంతరకరమైన పోస్టులు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. మద్యం మత్తు లో అతి ఉత్సాహంతో పబ్లిక్ లేదా వ్యక్తిగత ఆస్తులకు నష్టం కలిగిస్తే చట్ట ప్రకారం శిక్షలు తప్పవని తెలిపారు.

**బ్లూ కోట్, రక్షక్ టీంలతో గస్తీ...** ప్రజల రక్షణార్థం డిసెంబర్ 31 రాత్రి అంతా బ్లూ కోట్, రక్షక్ టీంలు జిల్లా వ్యాప్తంగా గస్తీ నిర్వహిస్తాయని ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్సైజ్, అగ్నిమాపక శాఖల అనుమతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి...** ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగినా డయల్ 112 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని, చిత్తూరు పోలీస్ వాట్సాప్ నంబర్ 9440900005కు సమాచారం ఇవ్వవచ్చని ఎస్పీ తెలిపారు. అందరూ పోలీస్ శాఖకు సహకరించి నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## తెలంగాణ సీఎం కలసిన గౌడ పేరు చిట్టి బాబు



**తిరుపతి రెవెన్యూ , మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి ద్వాదశి పర్వదిన దర్శనం సందర్భంగా తిరుమలకు విచ్చేసినటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుప్శాలతో సన్మానించిన తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు.

## సూర్య కథనానికి స్పందన పైప్ లైన్ మరమ్మతు పనులు చేపట్టిన అధికారులు



**పెనుమూరు, మేజర్ న్యూస్:** తాగునీరు వృధా... గ్రామస్తులకు తప్పని వృధ అనే శీర్షికకు స్పందించిన అధికారులు మంగళ వారం మండలంలోని తాటిమాకుల పల్లి పంచాయతీ ఎర్రమట్టి పల్లి గ్రామంలో గత వారం రోజులుగా త్రాగునీటి పైప్లైన్ గేట్ వాల్ విరిగి పోవడంతో ప్రతి రోజు త్రాగునీరు వృధా అవుతుంది. సూర్య పత్రికలు వచ్చిన వార్తకు అధికారులు అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజ్ ను మరమ్మతు పనులు చేపట్టి గ్రామానికి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. దీంతో గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గురు మూర్తి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ లూప్ లైన్లు !

– అందుబాటులో లేని విద్యుత్ అధికారులు – విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** ప్రమాదకరంగా మారిన విద్యుత్ లూప్ లైన్లతో ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందన్నట్టు భయభ్రాంతుల్లో గురవుతున్న గ్రామ ప్రజలు ఇది మండలంలోని కలిగిరి పంచాయతీ పెద్ద కలిగిరి మీదగా ఏం బండపల్లి నుండి అడవి పల్లి వరకు ఉన్న మార్గమధ్యంలో రహదారి పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ లూప్ లైన్లుగా ప్రమాదానికి గురవుతున్నాయని, ఈ విషయమై పలుమార్లు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని నాధుడే కరువయ్యారన్నారు. పెద్ద కలికిరి పంచాయతీ పరిధిలో ఎల్లంపల్లి, మొరవ కండ్రిగ గ్రామ సమీపంలో సుమారు 6 పరిశ్రమలు ఉన్నాయని ప్రతిరోజు ఈ రహదారిపై భారీ ఎత్తున వాహనాలు వస్తూ ఉంటాయి .అయితే ఈ పరిశ్రమల వస్తున్నా వాహనాలకు ఈ విద్యుత్ లూప్ లైన్ వల్ల ప్రమాదకరంగా ఉండడంతో వాహనదారులు తీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్కువ ఎత్తు ఉన్న స్తంభాల ఈ విద్యుత్ లూప్ లైన్లో వల్ల ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే ప్రమాదం కంటికి కనిపించే విధంగా ఉన్న అధికారులు మాత్రం కన్నెత్తి చూడటానికి పోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని వాపోతున్నారు. ఇప్పటికైనా మండల విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ రూప్ లైన్లను మరమత్తు పనులు చేసి తగు జాగ్రత్తలు చేపట్టాలని పెద్ద కలికిరి పంచాయతీ గ్రామస్తులు కోరుతున్నారు.



## కూటమి ప్రభుత్వం స్త్రీల పక్షపాతి : పనబాక లక్ష్మి

**– ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని శెట్టిపల్లి భూములను వంద రోజుల్లో పరిష్కరించాం**

**– జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి**



**తిరుపతి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం స్త్రీల పక్షపాతి అని, మహిళలకు ఉచిత బస్సు తోపాటు దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక కూటమి ప్రభుత్వమేనని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి చెప్పారు. రేణిగుంట రోడ్డు లోని పార్లమెంటు టిడిపి కార్యాలయంలో మంగళవారం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో కలిసి జిల్లా అధ్యక్షురాలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే 98% హామీలను నెరవేర్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దేనిని చెప్పారు. గత వైసిపి పాలన నిర్వాకం వల్ల రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెప్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఎన్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పని చేస్తోందని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి పోయిందని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే వేలకోట్ల రూపాయలు పెట్టుబడుల రూపంలో రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు, యువనేత నారా లోకేష్ బాబులదేనని చెప్పారు. రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు కాంగ్నిజెంట్ వంటి కంపెనీల శంకుస్థాపన ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు ఆంధ్ర రాష్ట్రంలో పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించి నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు దేనని తెలిపారు. తిరుపతి అర్బన్ మండలంలో గత 40 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకొని శెట్టిపల్లి భూములను తాను తుడ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిచారన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహానాడు నిర్వహించి చూపించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, టిడిపి తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవలో ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** పూతలపట్టు మండలం కమ్మగుట్టపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠ ద్వార దర్శన ఉత్సవాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని దేవస్థానం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో జరుగుతున్న హెూమాధి కార్యక్రమాల్లో పాల్గొని, వైకుంఠ ద్వారం గుండా లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలమనేరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు ఎన్. అమర్నాథరెడ్డి గారు, కె. మురళి మోహన్ , స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**తిరుపతిఅర్బన్, మేజర్‌న్యూస్:** మండలం ఆవరణంలో నెలకొల్పి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నందు మంగళవారం వైకుంఠ ఏకాదశి దర్శనాలు భక్తులకు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులకి నిర్వాహకులు అన్నప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈరోజు రేపు కూడా వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని నిర్వాహకులు తెలియజేశారు.

## ఓంశక్తి భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక 12వ వార్డు కనికాపురం, మాపాక్షి, గుడిపాల మండలం పానాటూరు, గుడిపాల గ్రామాలకు చెందిన ఓంశక్తి మాల ధారణ భక్తులు మేల్మరువత్తూరు వెళ్ళి రావడానికి 'జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు ఓం శక్తి ఆలయంలో పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి, మంగళవారం ఉదయం ఈ బస్సు యాత్రను స్థానిక ఉమ్మడి పార్టీల నాయకులు భక్తులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా తమ యాత్రకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి, అలాగే సంస్థ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# తిరుమలలో శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ద్వారంలో భక్తులకు అనుమతి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారి ఆలయంలో, ఈరోజు తెల్లవారుజామున 1.25 గంటలకు, వైకుంఠ ఏకాదశి కోసం, పూజారులు భక్తుల సమక్షంలో వేద మంత్రాలు జపించారు, ఆగమ పద్ధతి ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు మరియు తిరుపావై పాశురంతో ద్వారం తెరవబడింది. ఆ తర్వాత, ప్రముఖులు శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యప్పుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులు, వ్యవసాయ మంత్రి అచ్చన్నాయుడు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి సత్యవతి, బాలకృష్ణ సతీమణి వసుంధర, చిరంజీవి సురేఖ మరియు కుటుంబ సభ్యులు, నటుడు నారా రోహిత్, నటుడు శివాజీ ,నిర్మాత బండ్ల గణేష్ నటుడు రాజేంద్రప్రసాద్, నటి శ్రీలీల, భారత క్రికెటర్లు సూర్యకుమార్ యాదవ్ మరియు తిలక్ వర్మ సహా పలువురు ప్రముఖులు దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత టిటిడి ఈవో అనిల్ కుమార్ సింగల్ మీడియాతో మాట్లాడుతూ ఆన్‌లైన్ లాటరీ ద్వారా జారీ చేయబడిన ఉచిత సర్వ దర్శన టోకెన్లు పొందిన భక్తులను ముందుగానే క్యూలో నిలబడటానికి, స్వామివారి దర్శనానికి అనుమతించారు. సాయంత్రం 7 గంటలకు, ప్రధాన ఉత్సవం సందర్భంగా రాపతు ఉత్సవం జరుగుతుంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా, 12 మంది ఆళ్వారులు రాసిన కైంకర్యా దివ్య ప్రబంధం నుండి 3000 దివ్య ప్రబంధం పాసురాంగాలను రంగనాథర్ మండపంలో పది రోజుల ఉత్సవంగా పారాయణం చేశారు. ఈ రాత్రి నుండి





10 రోజుల పాటు రాపతు ఉత్సవం ప్రారంభం కానుంది. ఇందులో, నమ్మాళ్వార్ రాసిన పాసురాంగాల నుండి రోజుకు 100 పాసురాంగాలను పారాయణం చేస్తారు. భక్తులు అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరం స్వామివారి దర్శనం చేసుకోవడానికి అనుమతించబడతారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఈరోజు ఉదయం 5 గంటలకు స్వామివారి ఆలయంలో చక్రతాళ్వార్ తీర్థవారి ఉత్సవం జరుగుతుంది. జనవరి 8న అర్ధరాత్రి 12 గంటల వరకు భక్తులకు వైకుంఠ ద్వారా స్వామివారి దర్శనం కల్పించనున్నారు. 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు, దర్శన టోకెన్ లేని భక్తులను ఉచిత దర్శన క్యూలో నేరుగా అనుమతించి స్వామివారి దర్శనం చేసుకునేలా టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయం, నాలుగు మాడ వీధి అంతటా వివిధ పుష్ప , విద్యుత్ దీప అలంకరణలు చేశారు. ఆలయం ముందు, ఆన్‌లైన్ టోకెన్లు లేని భక్తులు వైకుంఠంలో లక్ష్మితో రంగనాథుడిని పోలి ఉండేలా రూపొందించిన హాలును సందర్శించవచ్చు.



# క్యాంపస్ డ్రైవ్‌లో 126 మందికి ఉద్యోగాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిగురువాడలోని గెట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లో 126 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు ఆ కళాశాల చైర్మన్ డా.తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రముఖ ఎంఎన్ సి సదర్ ల్యాండ్ సంస్థ ప్రతినిధులు మంగళవారం కళాశాల విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిం చారు. ఇందులో 300 మంది అభ్యర్థులు హాజరుకాగా 126 మంది ఎంపికై ఉద్యోగాలు సాధించారు. విద్యార్థుల ఉపాధి ఉద్యోగ అవకాశాల కళాశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని క్యాంపస్ డ్రైవ్లను నిర్వహిస్తామని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది వారికి ఉద్యోగాలు కల్పించేందుకు యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డా. తమ్మినేని వెంకటేశ్వర్లు, చైర్పర్సన్ పలడుగు విజయ, ప్రిన్సిపాల్ ప్రణీత్ అభినందించారు.

# రీ సర్వేని సద్వినియోగం చేసుకోండి



**ఎస్‌ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ పిళ్ళై తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రి సర్వే ఫేజ్ 4 కు సంబంధించి వెంకటాపురం వేణుగోపాలపురం మంగుంట కటికపల్లి గ్రామాలలో మంగళవారం గ్రామసభలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత రెవెన్యూ పరిధిలోని రైతులు సహకరించి వారి యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజ్ రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మోహిత్ సాయికి అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సికింద్రాబాద్ లోని ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ ప్రధాన కార్యాలయంలో ఈనెల 22 నుంచి వారం రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి ఎన్ఎస్ఎస్ శిబిరంలో తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి మొహిత్ సాయి పాల్గొన్నారు. జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికై పలు కార్యక్రమాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపల్ వై ధ్వారకనాథ్ రెడ్డి మంగళవారం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ డాక్టర్ దామోదరం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి రాజా మోహన్ పాల్గొన్నారు.

# ఓటివారిపల్లిలో మెగా వైద్య శిబిరం



**యాదమరి, మేజర్‌న్యూస్:** గిరిజన వికాసం పథకం కార్యక్రమంలో భాగంగా ఓటివారిపల్లిలోని గిరిజన కాలనీలో సర్పంచ్ భగవతి ఆద్వర్యంలో మెగా వైద్య శిభిరం నిరచించారు. అక్కడి ప్రజలకు వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన మండల అధికారి, వైద్యాధికారులు కాలనీ ప్రజలకు పరిశుభ్రత, ఆరోగ్యంపై పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భగవతి, ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నేటి దినప త్రిక సూర్య క్యాలెండర్ ను మంగళవారం తిరుపతి రూరల్ మండలం తహసిల్దార్ జనార్ధన రాజు, డిప్యూటీ తాసిల్దార్ జయంత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు నేటి దినపత్రిక సూర్య దినపత్రిక యాజమాన్యానికి పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీవారి భక్తులకు అన్నదానం




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** మంగళవారం అలిపిరి వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకుని కాలినడకన తిరుమలకు వెళ్లే సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసి ఆయన చేతులు మీదుగా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సేవా సంస్థ అని, పేదవాని ఆకలి తీర్చేందుకు లయన్స్ క్లబ్ ముందువుంటుందని తెలిపారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవారి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు అర్కాట్ కృష్ణప్రసాద్,బెల్లంకొండ సురేష్,ఈశ్వర్ రెడ్డి,శాంతి నాడార్,బాసికర్ల రఘు, సుమతి,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు కాంప్లెక్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కోర్టు కాంప్లెక్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కొరకు దామినేడు వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములను ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఆర్ డి ఓ రామ్మోహన్, రెవెన్యూ, నీటిపారుదల, ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి తో పాటు చుట్టూ పక్కల గల ప్రాంతాల అభివృద్ధి కొరకు చేయాల్సిన ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. ఈ ప్రతిపాదిత రహదారికి సమీపంలో ఉన్న ఇతర భూములన్నింటికీ అవకాశం కల్పించడం కోసం 30 మీటర్ల రహదారి నిర్మాణానికి సంబంధించిన దామినేడు మాస్టర్ ప్లాన్ రోడ్డు అలైన్‌మెంట్‌ను పరిశీలించి త్వర్గా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ వెంట తుడా సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర,.పి.ఓ. దేవి కుమారి, ఈ. ఈ. శివారెడ్డి, రూరల్ తహసీల్దార్ జనార్దన్ రాజు, తదితరులు ఉన్నారు.



# సృజనాత్మక శక్తిని వెలికితీయడమే లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలికితీయడమే గ్యాఫెస్ట్- 2025 కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గత రెండు రోజులుగా బైరాగిపట్టెడలోని రిమ్స్ కళాశాలల్లో జరిగిన గ్యాస్ఫెస్ట్-2025 మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను ప్రదర్శించేందుకు, లోపాలను సరిదిద్దుకొని, సామర్థ్యాలను మెరుగు పరచుకునేందుకు ఇటువంటి సదస్సులు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపి యంగ్ మేనేజర్ ఎంపికైన విద్యార్థిని వర్షకు మెమొంటోను అందజేసి అభినందించారు. ఆమెతో పాటు పలు విభాగాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వై.కొండారెడ్డి, ఆనంద్ రెడ్డి, విజయ్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నామాల కాలువ గట్టుపై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని రామచంద్రపురం మండలంలోని నామాల కాలువ గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రామచంద్రపురం మండలం నడవలూరు గ్రామానికి సమీపాన నామాల కాల్వ గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని పాలు పెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనం తరం పలువురు భక్తులకు అన్న దాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో రావడం తో ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికే జన బాట-ఎస్ఈ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** విద్యుత్ సమస్యల టీవీ పరిష్కారానికే జన బాట కార్యక్రమం చేపట్టినట్లు ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ ఈ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెదురుకుప్పం మం డలంలో కరెంటోళ్ళ జన బాట కార్యక్రమం ఎస్ఈ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వం యొక్క ఉద్దేశమని ఆయన అన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది మంగళ, శు క్రవారాల్లో నిర్దే శించిన గ్రామాలు, పట్టణ వార్డులలో విద్యుత్ సరఫరాను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో కార్వేటి నగరం ఏడి చంద్రబాబు, వెదురుకుప్పం ఏ ఈ రియాజ్ అహ్మద్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహన చట్టాలపై అవగాహన



**కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలో అడ్డూ అదుపు లేకుండా మితిమీరిన వే గంతో కోట రోడ్లపై చక్కర్లు కొడుతున్న ఆకతాయి యువకులకు అడ్డుకట్ట ఎం దుకు ఎస్సై చర్యలు తీసుకుంటున్నారు. ఎస్సై పవన్ కుమార్ కోట ఆర్టీసీ బ స్టాండ్ వద్ద మంగళవారం సాయంత్రం కోట ఎస్సై పవన్ కుమార్ పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో ఉదయం సాయంత్రం వేళల్లో కోటలోని ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలు తనికి చేసి కేసులు నమోదు చేస్తున్నారు. సరైన పత్రాలు లేని వాహనాలు గుర్తించి జరిమానాలు విధించారు.

# చిట్టమూరును తిరుపతిలో కొనసాగించడంపై తెదేపా సంబరాలు

**– ప్రజల ఆకాంక్షలను గౌరవించిన పాలకులకు పాలాభిషేకం**

**– కూటమి ప్రభుత్వానికి చిట్టమూరు ప్రజలు రుణపడి వుంటారు:గణపర్తి కిషోర్ నాయుడు**



చిట్టమూరు మేజర్ న్యూస్: ప్రజాభీష్టం మేరకు రాష్ట్రంలో జిల్లాల మార్పులు చేర్పుల్లో భాగంగా కూటమి ప్రభుత్వం చిట్ట మూరును తిరుపతిలో కొనసాగిం చడంపై తెలుగుదేశం పార్టీ చిట్ట మూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగుంటలో సంబరాలు నిర్వహించారు.ప్రజల ఆకాంక్షలను గౌరవించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ బాబు,స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండపాటి గంగా ప్రసాద్ చిత్రపటాలకు కొత్తగుంట కూడలిలో పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు గుండు బోయిన కస్తూరయ్య యాదవ్,వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, అరవ-పాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు,కేతిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్, కాపులూరు చెంచురామయ్య ఆచారి,పఠాన్ బషీర్ ఖాన్, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు చిట్టమూరును తిరుపతిలో కొనసాగించడంపై నిర్వహించిన సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టాబిలో వైకుంఠ ఏకాదశి విశేష పూజలు

**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు శ్రీ వైఖానస ఆగమోక్తంగా విశేష అర్చనలు చేశారు.బుర్లా శ్రీనివాసులు రెడ్డి,రాధిక,బుర్లా బలరామిరెడ్డి,కామాక్షమ్మ దంపతులు పూజా కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. ప్రభాత కాలార్చన,విశేష పూజాదికాల అనంతరం ఉత్తరాభిముఖ దర్శనం ఏర్పాటు చేశారు.



## వైకుంఠ ఏకాదశి భక్తులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణం శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి ఆలయం, తొండమనాడు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సేవలందించారు. శ్రీకాళహస్తి పట్టణం బాబుగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల, ఆర్పీబీఎస్ ఉన్నత పాఠశాల, తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 60 మంది స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు భక్తులను క్రమపద్ధతిలో క్యూలైన్లలో దర్శనానికి పంపడం, తాగునీరు అందించడం వంటి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, మణి, విద్యాసాగర్, జయసింహ, గైడ్ కెప్టెన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో వైకుంఠ ద్వారం ప్రవేశం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలోని శ్రీశ్రీశ్రీ ప్రసన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శన ప్రాప్తి ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు ఈ వైకుంఠ దర్శనం ప్రాప్తి చేసుకొనుటకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు భక్తులందరికీ ఆలయ నిర్వహణ ప్రసాదములు పంపిణీ చేశారు ఈ వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా హైగ్రీవ స్వామి అలంకరణ భక్తులను పెద్ద ఎత్తున ఆకట్టుకుంది, ఆలయా అర్చకులు దుర్గాప్రసాద్ స్వామి ఈ వైకుంఠ దర్శన ప్రవేశం బుధవారం వరకు ఉంటుందని తెలిపారు.

## రవీంద్ర కుమార్‌కు శివయ్య తీర్థ ప్రసాదాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్ట్ లో అడిషనల్ సోలిటరీ జనరల్ గా నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యులు కనక మేడల రవీంద్ర కుమార్ ని విజయవాడ వారి స్వగృహంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయం చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

## వైకుంఠం ద్వారా ప్రవేశానికి పోటెత్తిన భక్త జనం





**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణం లో కొలువై వున్న తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధలో నున్న శ్రీ భూనీలాదేవి సమేత కరియా మాణిక్యం స్వామి ఆలయంలో వైకుంఠం ఏకాదసి శుభ సందర్భంగా వైకుంఠ ద్వారం దర్శన ప్రాప్తి అంగరంగ వైభవంగా విద్యుత్ అలంకరణతో పువ్వుల తోరణంతో ఆలయ నిర్వాహులు భక్తుల కోసం ఏర్పాటు చేశారు ఈ వైకుంఠ ద్వార దర్శన ప్రాప్తి వెళ్ళేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు ఆలయ అర్చకులు ఈ వైకుంఠ దర్శన ప్రాప్తి ఏకాదశి ద్వాదశి రెండు రోజులు ఉంటుందని అంటే మంగళ, బుధవారం వరకు అని తెలిపారు. అంతేకాకుండా స్థానికులు వచ్చిన భక్తులందరికి ఆలయం బయట ప్రసాదాలు పెద్ద ఎత్తున ఉదయం నుంచి రాత్రి వరకు వితరణ చేస్తామని తెలిపారు.

## కడపల్లిలో పౌరహక్కుల దినోత్సవం,ప్రత్యేక వైద్య శిబిరం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కడపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం, పౌరహక్కుల దినోత్సవం నిర్వహించినట్లు పెద్దపంజాణి తాహసిల్దార్ హనుమంతు తెలిపారు. కడపల్లి గ్రామంలోని గిరిజనులకు రాయలపేట పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, పెద్దపంజాణి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళి తమ సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించారు. ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహారం గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామంలోపౌర హక్కుల తాహసిల్దార్ గ్రామస్తులకు వివరించారు. తమ గ్రామంలో ఎలాంటి హక్కుల ఉల్లంఘన జరగలేదని గ్రామస్తులు తెలియపరచారని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు.

## కడపనత్తంలో వెలసిన నల్లగుండ్రయ స్వామిని దర్శించుకున్న కిశోర్ గౌడు



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా కడపనత్తం లో వెలసిన శ్రీ నల్ల గుండ్రాయ స్వామి ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బియం కిషోర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి రాధమ్మ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ధర్మ కర్త మురళి స్వామి, గ్రామస్తులు స్వాగతం పలికారు వీరికోసం గుడి పూజారి ప్రత్యేక పూజలు, నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరివెంట గ్రామస్తులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీయులో జిల్లాకు పెద్ద ప్రాధాన్యం

– రాష్ట్ర సహాధ్యక్షులుగా గాజుల నాగేశ్వరరావు, మహిళా కన్వీనర్ గా పి.రేణుకాదేవి





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా వేదికగా జరిగిన ఎస్ టి యు 79 వ రాష్ట్ర వార్షిక కౌన్సిల్ సమావేశంలో జిల్లాకు పెద్దపెట్టవేస్తూ ప్రాధాన్యత కల్పించారు. ఈ సమావేశంలో తిరుపతి డివిజనకు చెందిన గాజుల నాగేశ్వరరావుకు రాష్ట్ర సహాధ్యక్షులుగా, రాష్ట్ర మహిళా కన్వీనర్ గా పి రేణుకా దేవిని ఎన్నుకున్నారు. అలాగే జిల్లా పరిధిలోని డివిజన్ కన్వీనర్లుగా తిరుపతి డివిజన్ నుంచి బిక్కా మురళి, శ్రీకాళహస్తి డివిజన్ నుండి ఎస్.నాగూర్, పుత్తూరు డివిజన్ నుండి వి.వెంకటరమణ, వెంకటగిరి నుండి చెంచురత్నయ్య లను ఎంపిక చేశారు. ఎస్టీయులో జిల్లాకు ప్రాధాన్యత కల్పించడం పట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మునికృష్ణనాయుడు, జిల్లానాయకులు మురళీకృష్ణ, వాసు, రామాంజనేయులు, ద్రాక్షాయణి జగన్నాథం, విజయ్ భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గాజుల నాగేశ్వరరావు రాష్ట్ర సహాధ్యక్షులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఎస్ టి యు ప్రారంభం నుంచి సీనియర్ నాయకులుగా వ్యవహరిస్తున్న వారికి వివిధ హోదాలలో సేవలందించారన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు తమ తమవంతుగా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. తిరుపతి డివిజన్ నుంచి రాష్ట్ర నాయకులుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్టీయు కృషి చేయడానికి అవకాశం లభించిందని పేర్కొన్నారు.

## పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి : జిల్లా ఖజానా అధికారి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ ఫించనుదారులు వార్షిక జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాన్ని ఫైనాన్స్ డిపార్ట్మెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 2026 జనవరి నుంచి ఫిబ్రవరి నెల ఆఖరు లోపు సమర్పించాలని జిల్లా ఖజానా లెక్కల అధికారి తెలిపారు. ఫించను దారులు తమ వార్షిక జీవన ప్రమాణ ధృవికరణ పత్రాన్ని 'జీవనప్రమాణ్' పోర్టల్లో కానీ, పించనర్ల వ్యక్తిగత సీఎఫ్ఎంఎస్ లాగిన్ ద్వారా కానీ, లేదా ఏదైనా ఖజానా కార్యాలయంలో కానీ సమర్పించవచ్చునన్నారు. ఇందుకు పెన్షనర్ల ఆధార్, మొబైల్ నెంబర్ పీపీవో నెంబరు, బ్యాంక్ అకౌంట్ నెంబర్లు' సరిచూసుకోవలసి ఉంటుందన్నారు. ఫిబ్రవరి నెలాఖరు లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించకుంటే ఏప్రిల్ 1న ఇచ్చే మార్చి నెల పెన్షన్ నిలిపివేయ బడుతుందని ఈ విషయాన్ని పెన్షనర్లు గమనించాలన్నారు. ఉప ఖజానా కార్యాలయాల లోనూ ఫించను దారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించవచ్చన్నారు. సందేహాలుంటే ఖజానా కార్యాలయ అధికారులను సంప్రదించవచ్చని ఎం రామచంద్ర, జిల్లా ఖజానా లెక్కల అధికారి, చిత్తూరు వారిని సంప్రదించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## కొప్పెర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి అలిపిరి శ్రీవారి పాదాల చెంత కొప్పెర చారిటబుల్ ట్రస్ట్. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం తిరుపతి అలిపిరి పాదాల వద్ద. తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం కొప్పెర వాండ్ల పల్లికు చెందిన సురేష్ అతని మిత్ర బృందం కొప్పెర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదాన్ని స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కొప్పెర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు , వైకుంఠ ఏకాదశి పర్వదినాల సందర్భంగా శ్రీవారి భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేయడం ఆనవాయితీ అన్నారు అందులో భాగంగా నేడు 600కు పైచిలుకు భక్తులకు వివిధ రకాల ప్రసాదాలను వితరణ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే పర్వదినాల సందర్భంగా మరింత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పెర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కోటలో అంబరాన్నంటిన సంబరాలు




**కోట, మేజర్‌న్యూస్:** గూడూరును నెల్లూరులో కలిపినందుకు కృతజ్ఞతతో చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు గంగా ప్రసాద్ సునీల్ కుమార్‌కి పాలాభిషేకం భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కోట మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోట గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బాణాసంచా వేడుకలతో జై తెలుగుదేశం జై చంద్రబాబు జై సునీల్ అన్న నినాదాలతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న యువ నాయకులు లోకేష్ బాబుకి ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబుకి గూడూరు ను నెల్లూరులో కలిపేందుకు అహర్నిశలు కృషిచేసిన మా ప్రియతమ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపిన కోట మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాన్ని సందర్శించిన జడ్పీ సీఈఓ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామమైన కృష్ణ ఏనాది కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా వారు గ్రామంలో గిరిజనులకు రక్తహీనత, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, కంటి సమస్యలు, చర్మ వ్యాధులు తదితర అనారోగ్యాలతో బాధపడుతున్న గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఈ ఉచిత వైద్య శిబిరానికి జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు వైద్య శిబిరాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజన వాసులతో మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పనులపై అడిగి తెలుసుకున్నారు. గిరిజన వాసులు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి కి కొత్తగా ట్యాంకును ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదే ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అందజేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని అదే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ తహసిల్దార్ శ్రావణ్ కుమార్, పంచాయతీ సర్పంచ్ దూది వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతీశ్వర్ వైద్య శాఖ బృందం, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రసన్న చెన్న కేశవస్వామి గ్రామోత్సవం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న చెన్న కేశవస్వామి దేవస్థానంలో ఉదయం 5 గంటలకు ద్వార దర్శనం, 6 గంటల నుండి గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించిన గ్రామోత్సవంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ గ్రామోత్సవంలో ముఖ్యంగా శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ఛైర్మన్,తాటిశెట్టి అంక బాబు,దువ్వూరు చిరంజీవి రెడ్డి,ఆలయ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వర్ణరథోత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుమలలో స్వర్ణరథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుండి 10.30 గంటల నడుమ శ్రీవారి రథరంగ డోలోత్సవాన్ని పురమాడ వీధుల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ పర్వదినాన తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.







## శ్రీవారి ఆలయంలో శోభాయమానంగా పుష్పాలంకరణ

శ్రీవారి ఆలయంలో ఏర్పాటుచేసిన పుష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి. మహాద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా అలంకరణలు చేపట్టారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే భక్తులకు గొప్ప అనుభూతి పొందేలా ముస్తాబు చేశారు. పది రోజుల పాటు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల ఫలాలు, నాలుగు టన్నుల కట్ ఫ్లవర్స్ అలంకరణలకు వినియోగించారు.







# తుమ్మలగుంటలో వైకుంఠ ద్వార దర్శనం.. పోటెత్తిన భక్త జనం

### ప్రత్యేక ఆకర్షణగా ఆనంద నిలయం, గరుడ ద్వారం

### భక్తులకు సేవలు అందించిన చెవిరెడ్డి కుటుంబీకులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరానికి ఆనుకుని వున్న తుమ్మల గుంట గ్రామంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవోపేతంగా సాగాయి. మంగళ వారం తెల్లవారు జామున 4గంటల నుంచే వైకుంఠ ద్వార ప్రవేశానికి భక్తులు పోటెత్తడంతో ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడింది. ఎప్పటిలాగానే ఆలయంలో ఆగమోక్తంగా జరిగే పూజలు తరువాత వైకుంఠ ద్వారాలకు పూజ చేసి తలుపులు తెరిచారు. అనంతరం ఆలయ నిర్వాహకులతో పాటు అర్చక స్వాములు, వేద పండితులు ముందుగా వైకుంఠ ద్వార ప్రవేశం చేయగా ఆ తరువాత సామాన్య భక్తులు అందరికీ అవకాశం కల్పించారు.

**తిరుమల వెళ్లలేక.. తుమ్మలగుంటకు....** తిరుమల వెళ్లి స్వామిని దర్శించలేని భక్తులందరూ తుమ్మలగుంట చేరుకుని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆ తరువాత వైకుంఠ ద్వార ప్రవేశం చేసి గోవింద నామస్మరణలతో భక్తితత్వం పంచుకున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ నిర్భందంలో వున్నప్పటికీ ఆయన కుటుంబీకులు ఆయం వద్ద భక్తుల హృదయాలను హత్తుకునేలా భారీ సెట్టింగ్‌లతో పుష్పాలంకరణను ఏర్పాటు చేశారు. ఆలయంతో పాటు వైకుంఠ ద్వారాన్ని సుంగదభరిత పుష్పాలు, పరిమళ భరిత పత్రాలతో అలంకరించారు.





**సామాన్య భక్తులకు పెద్దపీట...** తిరుమల తరహాలో ఆగమశాస్త్రం ప్రకారం వైకుంఠ ద్వారానికి పూజలు చేసి ప్రారంభించారు. అంతకు ముందు స్వామివారి మూలమూర్తికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చన వంటి దైనందిన పూజాకార్యక్రమాలు పూర్తి చేశారు. అనంతరం భక్తులను వైకుంఠ ద్వార ప్రవేశానికి అనుమతించారు. క్యూలైన్లలోకి వచ్చిన భక్తులకు కేవలం ఒక గంటలో స్వామిదర్శనం కలిగించేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నప్పటికీ క్యూలైన్లలో ఎక్కడా నిలబడే అవకాశం లేకుండా దర్శనం కల్పించడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**భక్తుల రాకతో తెరచుకున్న సప్త ద్వారాలు...** కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి దర్శనార్ధం భక్తులు రాగానే ఆలయంకు అతి సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సప్త ద్వారాలు తెరచుకున్నా యి. అర్చక స్వాములు సప్త ద్వారాలు, ఆనంద నిలయం, గరుడ ధ్వారా నికి పూజలు నిర్వహించారు. వైకుంఠ ద్వార దర్శనంకు వచ్చే భక్తులు అందరూ అక్కడ ఏర్పాటు చేసిన సప్త ద్వారాలు, ఆనంద నిలయం, గరుడ ద్వారాలను చూసి అద్భుతంగా వున్నాయని తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించుకున్నారు. తిరుమల వెళ్లడానికి స్థానికులకు టోకెన్లు ఇవ్వకపోవడంతో వేలాది మంది భక్తులు తుమ్మల గుంటకు చేరుకున్నారు.



# తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక పరిశీలనలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయ ఆవరణలో భక్తులతో మమేకమై సౌకర్యాలు, సదుపాయాలపై ఆరా తీసిన చైర్మన్ బిఆర్ నాయుడు. వైకుంఠద్వార దర్శనం పూర్తి చేసుకొని ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులతో దర్శన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అభిప్రాయాలు అడిగి తెలుసుకున్న చైర్మన్, టీటీడీ బోర్డ్ సభ్యులు. బ్రహ్మాండమైన ఏర్పాట్లు, సదుపాయాలు, అలంకరణలు చేసారని గత ఎన్నడూ లేనివిధంగా శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు. క్యూలైన్లలో మంచినీళ్లు, పాలు, అన్నప్రసాదాలు నిరంతరాయంగా అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేసిన భక్తులు.నాదనీరాజనం వేదికపై కళాకారులు నృత్య ప్రదర్శనలను, శ్రీ రంగనాథస్వామి ఆలయ సెట్టింగును తిలకించిన చైర్మన్, సభ్యులు. చైర్మన్‌తో సహా పరిశీలనలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జానకీదేవి, నరేష్, శాంతారాం పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు రద్దీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నకు వైకుంఠ ఏకాదశి సందర్భంగా పలువురు ప్రముఖులు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంనకు విచ్చేసి స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ అధికారి రామచంద్రమోహన్ మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించారు. దేవస్థానం అధికారులకు పళ్ళు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి విచ్చేశారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, లక్ష్మమ్మ , ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించివారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసియున్నారు. దర్శనానంతరం భక్తులకు మెరుగైన వసతులు కల్పనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిం. దేవస్థానం మొదటి గోపురం వద్ద నిర్మిస్తున్న అధునాతన కౌంటర్‌లలో భక్తునికి అవసరమైన అన్ని మౌలిక వసతులు ఒకే చోట లభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తులు సౌకర్యార్థం ప్రస్తుతమున్న మరుగుదొడ్లుకు అదనంగా అధునాతనమైన మరుగుదొడ్లు నిర్మించలని ఇంజనీరింగ్ సిబ్బంని ఆదేశించారు. దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు దండి రాఘవయ్య కమిషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వ హణాధికారి బాపిరెడ్డీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవాలు దర్శనంనకు బిజెపి నేత సోము వీర్రాజు ఎమ్మెల్సీ కుటుంబ సమేతంగా మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రోటోకాల్ ఎఈఓ మోహన్, ఎపిఆర్ఓ రవి, మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్, నాయకులు పాల్గొన్నారు.







జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి తిరుమలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ రెండోవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం





**కుప్పం, మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరీచారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు.బీసీఏ నందు ఎస్.ఉషా 10 పాయింట్లకు గాను -9.41 పాయింట్స్, ఎస్.వి. కావ్య శ్రీ -9.31 పాయింట్స్, బి.కం (సిఎ) నందు సి.దివ్య -8.96 పాయింట్స్, కే. శ్వేత - 8.94 పాయింట్స్, బీఎస్సీ నందు ఎం. లోకేశ్ -8.36 పాయింట్స్, జి.పూర్ణిమ - 8.28 పాయింట్స్, బిబిఏ నందు ఆర్. ఇందు శ్రీ - 8.03 పాయింట్స్, పి. పవిత్ర - 7.93 పాయింట్స్, బీఎస్సీ నందు కే. నవిత -7.34 పాయింట్స్, ఎం. పలని -7.08 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించాలని తెలిపారు. ఈ అత్యుత్తమం ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు వైస్ చైర్మన్ సాగర్ రాజ్ ప్రిన్సిపాల్ సుధారాణి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు విద్యుత్ తీగలు తెగిపడి ఆవు మృతి

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలం లోని గడ్డురు లో విద్యుత్ తీగలు తెగిపడి ఆవు మృతి చెందింది.వెంకటప్ప కుమారుడు సి. రాజేంద్ర కు సంబందించిన ఇంటిమీద సోమవారం రాత్రి కరెంటు తీగలు తెగిపడడంతో ఇంటికి అనుకోని ఉన్న షెడ్లో ఉన్నటువంటి అవుకు కరెంట్ షాక్ తగిలి చనిపోయింది. దాదాపు లక్ష రూపాయలు విలువచేసే, కుటుంబానికి జీవనదారమైన ఆవు చనిపోయిందని,ప్రభుత్వం తరపున ఏమైనా సహాయం చేయాలని నాయకులను, అధికారులను బాధితుడు వేడుకుంటున్నాడు



## విద్యా సంస్కరణలా.? లేక కేంద్రీకరణా.?

**– ధ్వజమెత్తిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారత ఉన్నత విద్య వ్యవస్థను పూర్తిగా మార్చేస్తుందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో తీసుకొని వచ్చిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు,2025, వాస్తవానికి సంస్కరణ కాదనే సందేహం పెరుగుతోంది. ఈ బిల్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ), నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) వంటి మూడు ప్రధాన నియంత్రణ సంస్థలను రద్దు చేసి ఒకే నియంత్రణలోకి సంస్థను తలపెడుతున్న ఈ బిల్లు, వ్యవస్థను సరళీకరణ చేస్తుందా, లేక విశ్వవిద్యాలయాల మెడపై మరొక ఉక్కుపాదం మోపుతుందా అన్న ప్రశ్నలు దేశవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ బిల్లు ప్రకారం వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ అనే అత్యున్నత సంస్థ ఏర్పడుతుంది.



దీని కింద మూడు స్వతంత్ర కౌన్సిల్స్- నియంత్రణ కౌన్సిల్, అక్రిడిటేషన్ కౌన్సిల్, ప్రమాణాల కౌన్సిల్ ఉంటాయి. సంస్థలో చైర్‌పర్సన్‌తో సహా 12 మంది సభ్యులు ఉంటారు, వీరిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. రాష్ట్రాల ప్రతినిధులు నామమాత్రంగానే ఉంటారు. ఫలితంగా పాఠ్యాంశాలు, గుర్తింపు, నాణ్యత తనిఖీలు, ఫీజులు వంటి అన్ని అంశాలు ఢిల్లీ నిర్ణయాలకు లోబడి ఉంటాయి. ప్రభుత్వం ఈ మార్పును సంస్కరణగా చూపిస్తోంది, ప్రస్తుత వ్యవస్థలో అనేక సంస్థలు ఉండటంతో గందరగోళం ఏర్పడుతోందని వాదిస్తోంది.

**ఫెడరేలిజం పై ప్రశ్నలు – విద్య కేంద్రీకరణ:** విద్య రాజ్యాంగంలో సమ్మిళిత జాబితాలో ఉంది. కేంద్రం, రాష్ట్రాలు ఇద్దరూ ఇందులో భాగస్వాములు కావాలి. కానీ ఈ బిల్లు కేంద్రీకరణకు మార్గం సుగమం చేస్తుందని తెలుస్తోంది. 1976లో 42వ సవరణ ద్వారా రాష్ట్ర జాబితా నుంచి సమ్మిళిత జాబితాకు మార్చినప్పుడు సహకార స్ఫూర్తినే దృష్టిలో పెట్టుకున్నారు. కానీ ఈ బిల్లుతో రాష్ట్రాలకు పాఠ్యాంశాలు, భాషా విధానాలు, ఫీజు నిర్ణయాలు వంటి అంశాల్లో స్వతంత్రం దాదాపు లేకుండా చేస్తుంది. భారత సమాఖ్య వ్యవస్థకు ఇది పెద్ద దెబ్బ, ప్రాంతీయ భాషలు, సాంస్కృతిక వైవిధ్యం ప్రతిబింబించే విద్యా విధానాలు పక్కనపడే ప్రమాదం ఉంది. విద్య సమ్మిళిత జాబితాలో ఉందని కేంద్రం రాష్ట్రాలిద్దరూ చట్టాలు చేయగల రంగం అయినప్పటికీ, ప్రతిపాదిత నిర్మాణం రాష్ట్రాల శాసన పాలనా స్థలాన్ని కుదించేలా ఉందన్న విమర్శ విస్తృతమైంది. కమిషన్‌లో రాష్ట్ర ప్రతినిధిత్వం ఉన్నదనే ప్రభుత్వ వాదన ఉన్నా, అసలు నిర్ణయాధికారాలు, ప్రమాణాల రూపకల్పన, అక్రిడిటేషన్ నిబంధనలపై తుది మాట మాత్రం కేంద్రానిదేనని ఈ బిల్లు సూచిస్తోంది.

**నిధులు : గ్రాంట్ల నుంచి అప్పుల వైపు – విద్య వ్యాపారికరణ.**

ఈ బిల్లు లో అత్యంత కీలకమైన మలుపు యూజీసీ గ్రాంట్ల అధికారాన్ని తొలగిస్తోంది. బదులుగా హయ్యర్ ఎడ్యుకేషన్ ఫైనాన్సింగ్ ఏజెన్సీ (హెచ్ఈఎఫ్ఏ) వంటి అప్పు ఆధారిత విధానాలు ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు స్వయం భరణ చేసుకోవాల్సి వస్తుంది. ఫలితంగా ఫీజులు పెరుగుతాయి, పేద విద్యార్థులకు విద్య దూరమవుతుంది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పాఠ్యక్రమాలు మారతాయి. భాషలు, కళలు, సామాజిక శాస్త్రాలు వంటి రంగాలు నిధుల కొరతతో దెబ్బతింటాయి. ఇది ఉన్నత విద్యను నాశనం చేసే దిశగా అడుగులు వేసి, సమాన అవకాశాలు తగ్గి, స్వయం భరణ కోర్సుల పెంపు, ఉద్యోగ అవకాశాలు స్పష్టంగా లేని పేద%-%మధ్యతరగతి విద్యార్థులపై విద్యా లోన్ బానిసత్వం పెరిగి, విద్య వాణిజ్య వస్తువుగా మారుతుంది. కోటరి కమిషన్, 1968 ప్రకారం విద్యా కోసం జీడీపీ లో 6% నిధులు కేటాయించాలనే ప్రతిపాదన ఇప్పటివరకు వాస్తవరూపం దాల్చలేదు. ఇలాంటి పరిస్థితిలో గ్రాంట్ల కంటే అప్పులకు ప్రాధాన్యం ఇచ్చే విధానం, రాజ్యాంగం ఉన్న "సమాన అవకాశాలతో కూడిన విద్య"ను నేలమట్టం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కూడా మార్కెట్లో పోటీ పడే కార్పొరేట్ సంస్థల్లా ప్రవర్తించేలా నెడుతుంది.

**విద్య కాషాయీకరణ వైపు:** 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి విద్యా వ్యవస్థలో ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని చొప్పించే క్రమంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) పాఠ్యపుస్తకాల్లో పెద్ద ఎత్తున మార్పులు చేయబడ్డాయి. చరిత్ర పాఠాల్లో మొఘల్ యుగాన్ని తొలగించే ప్రయత్నం, స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్రను జత చేయడం, వీర్ సావర్కర్ వంటి వ్యక్తులను ప్రధానంగా చూపడం వంటివి జరిగాయి. న్యాయ విద్యార్థి, ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్ అక్బర్

## రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి-లక్ష్మీ ప్రసన్న

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులు తమ పంట పొలాలకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని లక్ష్మీ ప్రసన్న అన్నారు. వెదురుకుప్పం మండలం వేణుగోపాలపురంలో మంగళవారం వివిధ పంటలకు సంబంధించిన ఎరువుల యాజమాన్యం, వివిధ పంటల సాగు నందు పాటించవలసిన పద్ధతుల గురించి రైతులకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయాధికారిని వనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు అనుసరించి ఎరువుల వాడకాన్ని చేసుకోవాలన్నారు. వరి, వేరుశనగ, చెరుకు పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం వ్యవసాయ అధికారిని వనిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## తిమ్మయ్యగారిపల్లిలో విజయవంతంగా గిరిజన వికాస కార్యక్రమం

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తిమ్మయ్యగారిపల్లి ఎస్టీ కాలనీ యందు గిరిజనులు అభివృదే ద్వేయంగా గిరిజన వికాశం కార్యక్రమం మంగళవారం జరిగింది ఈ కార్యక్రమం లో మండల అధికారులు అందరూ పాల్గొని వైద్యశిబిరం నిర్వహించారు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సేవలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కూనమరాజుపాళెంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**నగరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం,నింద్ర మండలం, కూనమరాజుపాళెం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, శ్రీ గీతామందిర ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మంగళవారం నాడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉదయం విశ్వరూప దర్శనము కల్పించారు. ఉత్తర ముఖంగా లక్ష్మీ నారాయణ స్వామి వారిని వేంచేపు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం విజయవాడ నుండి వచ్చిన శ్రీ భ్రమరాంబ తెలుగు హనుమాన్ చాలీసా పారాయణ బృందం ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో తెలుగులో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. ప్రముఖ అన్నాగౌరీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించారు. సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథా కాలక్షేపం నిర్వహించారు. అనంతరం లక్ష్మీ నారాయణ మూర్తులను గ్రామ పురవీధులలో వేంచేపు ఉత్సవం జరిపారు. వేదపండితులు రూపేష్ క్రిష్ణ ఆచార్య సామూహికంగా సత్యనారాయణ వ్రతం చేపట్టారు. కార్యక్రమంలో గీతామందిర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానంద స్వామి పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మెడికల్ అస్ట్రాలజర్ డాక్టర్ రవికుమార్,బాబు నాయుడు, యువరాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా పెక్సీలు

**– అవిలాలలో టీడీపీ నాయకుల చర్యపై దళితుల ఆగ్రహం..**



తిరుపతి రూరల్, మేజర్ న్యూస్: తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాజ్యాంగ నిర్మాత, బడుగు-బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అడ్డంగా కొందరు టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరిట పెక్సీలు ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. అంబేద్కర్ విగ్రహం పూర్తిగా కనిపించకుండా పెక్సీలు అడ్డుగా పెట్టడం పట్ల స్థానిక దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్య చర్య కాదని, రాజ్యాంగ విలువలను అవమానించడమేనని వారు మండిపడ్డారు. సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక అయిన అంబేద్కర్ విగ్రహానికి ఈ విధంగా అవరోధాలు కల్పించడం దళితుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. రాజకీయ లబ్ధి కోసం మహనీయుల విగ్రహాలను వేదికలుగా వాడటం సరికాదని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. తక్షణమే పెక్సీలను తొలగించి అంబేద్కర్ విగ్రహానికి గౌరవం దక్కేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రాగిపట్టు రాఘవయ్య ఎస్‌టి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** రాగిపట్టు రాఘవయ్య ఎస్‌టి కాలనీ లో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధీర్ రెడ్డి,డీపీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమా నికి వార్డ్ మెంబెర్,గ్రామ సంఘం అధ్యక్షులు చెల్లమ్మ అధ్యక్షత వహించారు. అయితే కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.జి.ఓ బసిరెడ్డి, సర్పంచ్ భర్త సుబ్రహ్మణ్యం ఎస్సీ/ఎస్టీ హాస్టల్ వార్డెన్ రాజా రమేష్, సీసీ హనుమంతు,పి.ఎస్ సునీల్ కుమార్,వీఆర్వో చలపతి,ఉపాధి హామీ టీ.ఏ పి.బి పురుషోత్తం, ఎఫ్.ఏ బాలరాజు, సంఘమిత్ర శ్రావణి,వి ఆర్ ఏ లు,లిసమాచార హక్కుల చట్టం నియోజకవర్గం ఇంచార్జి రాగిపట్టు రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సీనియర్ సిటిజెన్, వార్డ్ మెంబెర్ గ్రామ సంఘం అధ్యక్షులు చెల్లమ్మను ఘనంగా సత్కరించారు.తహసీల్దార్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పౌర హక్కుల ప్రాధాన్యతను, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పౌర హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, సమస్యల పరిష్కారానికి అధికారులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని వారు సూచించారు. స్థానిక సమస్యలు త్రాగునీరు, మురికికాలువలు,శిదిలావస్థకు చేరిన పక్కా ఇళ్ల స్థానంలో మరల ఇళ్లు మంజూరు లాంటి సమస్యలను అధికారుల దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు.



## ఏపీటీఎఫ్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన డీఈఓ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ 257 జిల్లా శాఖ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. మంగళవారం ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు పల్లేరు జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి ప్రభాకర్ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపీనాథ్, ముక్తర్ అహ్మద్ ఇతర నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారిని ఆయన చాంబర్ నందు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ఏ పి టి ఎఫ్ నూతన జిల్లా క్యాలెండర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పది ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేందుకు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు సహకరిస్తారని తెలిపారు.



## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలో పౌర హక్కుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీ, కొండారెడ్డి గారి పల్లి లో పౌర హక్కుల దినోత్సవం ను తహసీల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా టీడీపీ పుంగనూరు నియోజక వర్గ ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందు పరచిన విధంగా ప్రతి పౌరుడు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎస్ఐ మధుసూదన్ మాట్లాడుతూ ప్రజలు వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి, సూపర్ఇండెంట్ రెడ్డెప్ప ఆచారి, ఎంఈవో శ్రీనివాసులు, ఏపీఎం హరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మానటరింగ్ కమిటీకి హాజరుకండి



**పుంగనూరు :** పట్టణంలోని ఎం ఆర్ ఓ కార్యాలయం నందు డిసెంబర్ 31వ తేదీ బుధవారం ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు కమిటీ సభ్యులందరూ హాజరు కావాలని ఎంఆర్ఓ రాము మంగళవారం తెలిపారు.

## టీడీపీ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్‌కు ఘన సన్మానం

**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్తున్న తిరుపతి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్ ని సత్యవేడు నియోజకవర్గం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, అలాగే బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని, కందేరి కార్తీక్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మీడియా విభాగం కీలక పాత్ర పోషిస్తోందని, అందులో భాగంగా కందేరి కార్తీక్ చూపుతున్న చురుకుదనం, నిబద్ధత పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.



# శ్రీసుందరవల్లి వరదరాజస్వామి ఆలయంలో కన్నుల పండుగగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** ఇదొక చారిత్రాత్మక పురాతన ఆలయం.ఇక్కడ సాక్షాత్తు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే తిరుమల ఏడుకొండలు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు భక్తులలో అనుభూతి కలుగుతుంది అంటే అతిశయోక్తి కాదు.ఒక్కసారి ఈ ఆలయాన్ని సందర్శిస్తే మళ్లీ మళ్లీ స్వామి వారిని దర్శించి భక్తులు పునీతులు కావడంలో సందేహం లేదు.ఇంతటి ఈ ఆలయం ఎక్కడ ఉందన్న కుతూహలం భక్తులలో కలగక మానదు. ఇందుకు తిరుపతి జిల్లా సత్యవేడుకు సరిహద్దు ప్రాంతమైన తమిళనాడు ఊతుకోటలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సుందరవల్లి వరదరాజ్ పెరుమాళ్( వెంకటేశ్వర స్వామి) ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటే పునీతులు కావాల్సిందే. అయితే ఇంతటి మహత్తరమైన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ఊతుకోటలో కొలువుతీరి భక్తులు పూజలు అందుకుంటున్న విషయం సరిహద్దు ప్రాంతమైన సత్యవేడు మండల భక్తులకు చాలామందికి తెలియకపోవచ్చు కానీ, ఒక్కసారి సందర్శించాల్సిందే.దీంతోపాటు ఉత్తర ద్వారం ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యం లో ఉదయం ఐదు గంటలకే ఆలయ అర్చకులు సంతానం, కుమారస్వామి బృందం శ్రీ సుందరవల్లి పెరుమాళ్ స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు.అనంతరం ఉదయం 6 గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా భక్తులను స్వామి దర్శనానికి అనుమతించారు.

కాగా ఈ ఆలయంలో ప్రధానంగా పెరటాసి నెల,వైకుంఠ ఏకాదశి సందర్భాల్లో స్వామివారికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యం



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యం అవుతాయని చిత్తూరు జిల్లా పరిశోధన కేంద్ర వ్యవసాయ అధికారి వాసు తెలిపారు. మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల పై పురుగు మందులు నీమాస్త్రం గురించి తెలియజేశారు. పుల్లటి మజ్జిగ, కోడి గుడ్లు, నిమ్మరస ద్రావణంతో కషాయం ఏర్పాటు చేయడం పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే రైతులు కిచెన్ గార్డెన్, విత్తనాల వినియోగం పై అవగాహన కల్పించామని తెలిపారు. రైతులకు కిచెన్ గార్డెన్ పై అవగాహన ధృవీకరణ పత్రాలు, దశపర్ని కషాయం ను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో రొంపిచెర్ల వ్యవసాయ అధికారిని శ్రావణి, ఏఈఓ ఖాదర్ వల్లి, ఎఫ్ఎంటి లు రమేష్, కోమల, రెడ్డెమ్మ, ఐసీఆర్ పీ లు సుధారాణి, అనంత లక్ష్మీ, రెడ్డెమ్మ, సూర్య ప్రకాష్, నాగవేణి, కస్తూరి, ఎన్జీవో సుధాకర్, వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

## టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాల వితరణ

**రేణిగుంట, మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ కూడలి వద్ద శ్రీ వరసిద్ధి వినాయక టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు.ముందుగా రైల్వే స్టేషన్ ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందంగా అలంకరించి యూనియన్ సభ్యులు మరియు భక్తులు కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్స్ యూనియన్, మరియు డ్రైవర్లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ప్రత్యేక వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల కు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తిరుమల కు విచ్చేసే భక్తులకు ఉదయం అల్పాహారం మంచినీరు మధ్యాహ్నం భోజనం వంటివి పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.



## అడిషనల్ కమిషనర్‌ను కలసిన డిప్యూటీ మేయర్

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి నగర్ పాలక సంస్థ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శారదా దేవిని మంగళవారం కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శారదా దేవిని డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ శాలువతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు.



# రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

## అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో రాష్ట్రం ముందుకు..ఎమ్మెల్సీ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్




**కుప్పం, మేజర్ న్యూస్ :** కూటం ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మారుస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం తక్కువ కాలంలోనే అద్భుతాలు సాధించిందని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం కుప్పం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పికెఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులతో కలిసి ఆయన మాట్లాడారు. ముందుగా ఆయన రాష్ట్ర, కుప్పం నియోజకవర్గ ప్రజలకు, టిడిపి కుటుంబ సభ్యులకు ముందస్తు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. బాబు నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి తిరిగి అధికారంలోకి తెచ్చారని పేర్కొన్నారు. బాబు సైతం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, స్త్రీ శక్తికి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి 1100 కోట్లు, గృహిణుల కోసం దీపం-2 పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద 6310 కోట్లు, పెన్షన్ పథకంలో భాగంగా వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, దీర్ఘకాలిక రోగులకు 15000 మంజూరు చేయడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు 430 కోట్లతో లబ్ధి, ఆకలి బాధల నివారణలో భాగంగా అన్నా కేంటీన్ల పునరుద్ధరణతో ఇప్పటివరకు 4 కోట్ల మందికి భోజనం అందించడాన్ని ముఖ్యంగా ప్రస్తావించారు. గీత కార్మికులకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో మద్యం దుకాణాల కోటాలో 10 శాతాన్ని గీత కార్మిక కుటుంబ సభ్యులకు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే కులవృత్తులను ప్రోత్సహిస్తూ వివిధ కులాలకు అవసరమైన ఎన్నో ప్రోత్సాహకాలను టిడిపి ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, కుప్పం సహా ప్రతి ప్రాంతం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కుప్పం, గుడుపల్లి మండలాల టిడిపి అధ్యక్షులు రాజగోపాల్, సుబ్బు, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయం డైరెక్టర్ వసంతమ్మ, కడ మెంబర్ రామచంద్ర, సుగుణమ్మ, నియోజకవర్గమైనరిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు జిమ్ దాము, జగదీష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొండమాన్ పురం ప్రసన్న వెంకటేశ్వర స్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు కుటుంబ సభ్యులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా శ్రీకాళహస్తి మండలం తొండమనాడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, వారి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి, కుమార్తె శ్రీ పవిత్ర రెడ్డి మనవడు దేవ స్కంద రెడ్డి స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రి సుదర్శన్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, నారాయణ, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్, సుబ్బానాయుడు కండ్రిగ వేణు, జయ కృష్ణ రెడ్డి, బలరాం, చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.



## పౌరు హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**పెనుమూరు, మేజర్ న్యూస్** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పెనుమూరు తాసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల నుండి తాటిమకులపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్ర మట్టి పల్లి హరిజనవాడ గ్రామంలో పౌరుహక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌరులందరూ కలిసి మెలిసి జీవిద్దాం, మన హక్కులను మనం కాపాడుకుందాం.. జీవితాన్ని ఆనందంగా గడుపుకుందాం' అని పిలుపునిచ్చారు. పిల్లలు చెడు వ్యసనా లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి తల్లిదండ్రులు బాల్య వివాహాలను అరికట్టాలని, పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో ఉండాలన్నారు. అనంతరం గ్రామస్తులు మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులకు వినిత పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రాజేంద్రన్, భాస్కర్ నాయుడు, రెవెన్యూ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలలో నిబంధనలు ఉల్లంఘనను ఉపేక్షించం : డీఎస్పీ పార్థసారధి

### నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి
### కుప్పం ప్రజలకు పోలీసు వారి హెచ్చరికలు

**కుప్పం,మేజర్ న్యూస్:** న్యూ ఇయర్ వేడుకలలో నిబంధనలు ఉల్లంఘనను ఉపేక్షించమని,నూతన సంవత్సర వేడుకల్లో అందరు నిబంధనలు పాటించాలని కుప్పం ప్రజలకు పోలీసు వారి హెచ్చరికలు చేశారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఎవరైనా ఆకతాయిలు తాగి రోడ్లు మీద డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన, రోడ్ల పైన కేక్లు కట్ చేసిన ఎలాంటి ర్యాలీలు చేసిన లేదా డాబాల్లో గాని రెస్టారెంట్లో గాని ఓపెన్ చేసుకొని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేసిన వాళ్ల మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడునని డీఎస్పీ పార్థసారధి తెలిపారు.పర్మిషన్ లేకుండా రెస్టారెంట్లు గాని హెూటల్స్ దగ్గర గాని ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరపరాదు అని తెలిపారు.అలా ఎవరైనా జరిపిన ఎడల పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు. 31వ తేదీన సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు పోలీసు వారు రోడ్లమీద జంక్షన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకోవాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ శంకరయ్య పాల్గొన్నారు.




## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**రేణిగుంట, మేజర్ న్యూస్:** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ. మంగళవారం రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీ అన్న స్వామి పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రెసిడెంట్ జూలియన్ రాజు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రేణిగుంట జంక్షన్ సెక్రెటరీ రాజేంద్రన్, ట్రెజరర్ కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నవీన్, ఉపాధ్యాయులు శోభ తదితరులు పాల్గొన్నారు.

## అలరిస్తున్న హెల్మెట్ బోకేలు

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** ద్విచక్రవాహన దారులు హెల్మెట్ వినియోగించాలని పోలీసు శాఖ నగరంలో ఇప్పటికే కఠిన అంక్షలు విధించింది. పోలీసులు హెచ్చరికలతో నగరంలో చాలా వరకు హెల్మెట్ వినియోగం పెరిగింది. ఇందులతో భాగంగా మేము సైతం అంటూ నగరంలోని తిలక్ రోడ్డులోని హిందూ బల్డింగ్స్ నందు గల బ్లూ పెటల్ ఫ్లవరిస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న హెల్మెట్ బోకేలు వీక్షకులను అలరిస్తున్నాయి. ప్రత్యేక హెల్మెట్లను రూపొందిస్తున్న యాజమాన్యాన్ని ప్రాంతీయ రవాణాశాఖాధికారి మురళీమోహన్ మంగళవారం సందర్శించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలిపే వారు, తమ బంధుమిత్రుల కొరకు ప్రాణాలు కాపాడే హెల్మెట్ బోకేలు అందివ్వడం ద్వారా వారికి నిజమైన శ్రేయోభిలాషులన్నారు. అనంతరం బ్లూ పెటల్ ఫ్లవరిస్ట్ అధినేత సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలకు పైగా ఈ పుష్పాలంకరణ రంగంలో తిరుపతి ప్రజలకు అత్యున్నత సేవలను అందిస్తున్నామని, ఈ హెల్మెట్ బొకే ఆలోచనను లాభాపేక్షతో కాకుండా, సామాజిక బాధ్యతతో రూపొందించామన్నారు.



# అందరు చదివే విధంగా భగవద్గీత సిద్ధం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పిల్లలు పెద్దలు తెలుగు తెలిసిన ప్రతి ఒక్కరు చదివే విధంగా భగవంతుని ముఖ పద్మములు నుండి, వెలువడిన దివ్య గ్రంథం భగవద్గీత సిద్ధంగా ఉన్నాయని శ్రీకాళహస్తి శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా వచనంలో బొమ్మలతో కూడిన హైందవి వారి సౌజన్యంతో తెలుగులో భగవద్గీతను ముద్రించటం జరిగిందని విద్యార్థి దశ నుంచే భగవద్గీతను చదవాలి, భగవద్గీతను ఆచరించాలనే, ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక గ్రామంలో గీతా పారాయణం ,ప్రతి ఒక్క ఇంటిలో గీతా గ్రంథం, ప్రతి ఒక్కరికి గీత జ్ఞానం, అనే లక్ష్యంతోనే శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. కొత్త జీవితాన్ని ప్రారంభించాలనే ప్రతి ఒక్కరికి, తన భవిష్యత్ గురించి కలలుగానే ప్రతి ఒక్కరికి ,తను నిర్ణయించుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలనుకునే వారికి, నిజమైన సుఖం అంటే ఏమిటో తెలుసుకొని, ఆనందించాలనుకునే ప్రతి ఒక్కరికి, మానవుని పుట్టుక మరణానికి కారణం , తెలుసుకోవాలి అనే ప్రతి ఒక్కరికి ,భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జీవితంలో తారసపడే ప్రతి సమస్యకు, భగవద్గీత చదవడం మొదలుపెడితే, కచ్చితంగా సమాధానం దొరుకుతుందని తెలియజేశారు. నేను ప్రారంభించిన, ఈ గీతా జ్ఞాన ప్రచార యజ్ఞానికి ప్రతి ఒక్కరు, ఆశీర్వదించి దీవించాలని తెలియజేశారు.

# సామాజిక తనిఖీలో గోల్‌మాల్ నిధులు గుట్టురట్టు

## ఫీల్డ్ అసిస్టెంట్ పై వేటు.. పి.డి.శ్రీనివాసరావు



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** గ్రామీణ నిరుపేదల ఉపాధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై జిల్లా పిడి శ్రీనివాసరావు సారధ్యంలో అధికారుల బృందంతో దొరవారిసత్రం మండల కేంద్రంలో సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదికఏర్పాటు చేశారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో 2025 జనవరి నుండి డిసెంబర్ మాసం వరకు జరిగిన ఉపాధి పనులు, నగదు చెల్లింపులపై జరిగిన ఆధారాలతో కూడిన రికార్డులను ఏపీడి ప్రేమ్ కుమార్,విజిలెన్స్ అధికారి గణేష్,క్వాలిటీ కంట్రోల్ అధికారి శ్రీనివాసులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఏ గ్రామ పంచాయతీలో ఎన్ని పనులకు ఎంత నిధులు కూలీలకు చెల్లించిన వాటి వివరాలను పరిశీలించడం జరిగింది.ఉపాధి పథకానికి విరుద్ధంగా బిల్లులు చెల్లించిన1.20 వేలు కూలీల కు చెల్లించినట్లు అధికారులు గుర్తించి, వెంటనే వాటిని జమ చేయకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.తనియాలి గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఆ గ్రామంలో వివిధ కంపెనీలలో పని చేస్తున్న వారికి బ్యాంకు మిత్ర ఉద్యోగికి ఉపాధి హామీ కార్డు సృష్టించి,పనికి వచ్చినట్లు మాస్టర్ రోల్ లో నమోదు చేసి నగదు చెల్లించిన అవినీతి అక్రమాన్ని గుట్టు రట్టు చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలో భాగంగా ఆమెపై సస్పెండ్ వేటు వేశారు.పనిలో పాల్గొన్న వారు కొందరైతే,మరెందరికో మస్టర్ వేస్తూ ఆర్థికంగా లబ్ధి పొందిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఎందరో ఉన్నారు.పనులు జరుగుతున్న ప్రాంతాలను పర్యవేక్షిస్తూ,అక్కడ జరుగుతున్న లోటుపాట్లను ఏ పీ ఓ గుర్తించి చర్యలు చేపట్టాలని తనిఖీ బృందం ఆదేశించింది.నిరుపేదల ఉపాధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ,న్యాయమైన రోజువారి కూలీ పనిచేసిన వారికి అందేలా చూడాలని సూచించారు.పలు పర్యాయాలు గతంలో జరిగిన సోషల్ ఆడిట్లో కూడా నిధులు దుర్వినియోగం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు చేపట్టి సస్పెండ్ అయిన విషయం కూడా జరిగి ఉంది. ఇలాంటి పరిస్థితులు మరో పర్యాయం తలెత్తినట్లయితేచట్టబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవడంతో పాటు,వారి పదవులను పూర్తిస్థాయిలో తొలగించే పరిస్థితి చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీసీ పిడి శ్రీనివాసరావు, ఏపీ డి ప్రేమ్ కుమార్,విజిలెన్స్ అధికారి గణేష్, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీనివాసులు,ఎంపీడీవో గోవర్ధన్,ఏపీవో ఉషారాణి,మండల ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి,గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్** వైకుంఠ ఏకాదశి పవిత్ర పర్వదినాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నియోజకవర్గం ప్రజలకు, ఓజిలి మండల ప్రజలకు ,అధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు ఆడపడుచు లకు, అక్కా చెల్లెమ్మలకు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పుణ్యాలు లభిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయని పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ అన్నారు.ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రతిఒక్కరు ఆయుఆరోగ్యాలతో క్షేమంగా ఉండాలని భగవంతుడి నీ వేడుకున్నట్లు వారు తెలిపారు.

## స్వర్ణ నారావారిపల్లె -అభివృద్ధి క్షేత్రస్థాయిలో పరిశీలన.. జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** స్వర్ణ నారావారిపల్లె – అభివృద్ధికి సంబంధించిన త్వరలో ప్రారంభించబోవు భవనాలను, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి స్వర్ణ నారావారిపల్లి ప్రత్యేక అధికారి సుశీలా దేవి తో కలిసి మంగళవారం పరిశీలించారు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ నారావారి పల్లె -అభివృద్ధిలో భాగంగా జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం నారావారిపల్లి అభివృద్ధికి సంబంధించిన పనులను త్వరితగతిన పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని తెలిపారు. పకృతి వ్యవసాయం, అనిమల్ హాస్టల్, సబ్ స్టేషన్, రంగంపేట మోడల్ స్కూలు నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (50 బెడ్స్) ఈ సంజీవిని ప్రాజెక్టు, టాటా డి ఐ ఎన్ సి, తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అనంతరం నారావారిపల్లి నందు జరిగిన స్వర్ణ నారావారిపల్లె -అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి స్కిల్ డెవలప్మెంట్ భవనం,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిశీలన, శేషాచల లింగేశ్వర స్వామి వారి ఆలయంనకు వెళ్ళు సి సి రోడ్డు, మూలపల్లి చెరువు, 33/11 కె వి ఇండోర్ సబ్ స్టేషన్ , రంగంపేట మోడల్ స్కూల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జె డి ప్రసాద్ రావు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ రవికుమార్,డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్ ఏపీఎంఐపి పిడిచిన్న రెడ్డయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి కెవియన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్సీ మధుసూదన్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఆర్. లోకనాథం, ఇరిగేషన్ అధికారులు, ఏ పి ఎస్ పి డి సి ఎల్ అధికారులు,చంద్రగిరి తహసిల్దార్ శివరాం సుబ్బయ్య ,ఎంపీడీవో సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దు..

### టిబి ఈ సి సి ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయరాదని, బ్యాంకు ఉద్యోగులందరికీ ఐదు రోజుల పని దినాలను కల్పించాలని తిరుపతి బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జే ధన్వంత్ కుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా ఆంధ్ర బ్యాంకు రామానుజ సర్కిల్ వద్ద యు ఎఫ్ బి యు, తిరుపతి బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో బ్యాంకుల ఉద్యోగులందరూ ధర్నా చేశారు. ఈ ధర్నా ను ఉద్దేశించి అధ్యక్షులు కామ్రేడ్ విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జే ధన్వంత్ కుమార్ లు మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. జాతీయ బ్యాంకులన్నిటిని మరింత బలోపేతం చేయాలని, రుణ ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో బ్యాంకు ఉద్యోగుల సంఘం నేతలు నందగోపాల్, జనార్దన్, సుమలత, భాస్కర్, రేష్మ, కేశవరెడ్డి, నిర్మల, మహేష్, వాగ్నేష్, భాస్కర్, పవన్, వెంకటలక్ష్మి ఆయా బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నూతన కమిటీ ఎంపిక.

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** ఏపీ రైతు సంఘం తిరుపతి జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా మునిరత్నం, జిల్లా అధ్యక్షులుగా బెల్లంకొండ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా జనమాల గురవయ్య, బాలకృష్ణ,, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ గా ధనుంజయ శెట్టి వీరితో పాటుగా 31 మందితో నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రైతు సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించారు.

## ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీని సన్మానించిన టిడిపినేతలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలను పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మా నించారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మించిన శ్రీనివాస గెస్ట్ ఇన్ ప్రారంభోత్సవం మంగళవారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, కనుమూరు గోపాల్ రెడ్డి, సంచికృష్ణయ్య, పలువురు నాయకు లు పూలమాలలు వేసి, సన్మానించి, శు భాకాంక్షలు తెలియజేశారు.



## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

### తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం 2026ను జిల్లా ప్రజలందరూ బాధ్యతాయుతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ పిలుపునిచ్చారు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కొన్ని ఆంక్షలు మరియు భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**ముఖ్య ఆంక్షలు,చర్యలు**

జిల్లా వ్యాప్తంగా నిర్ణీత సమయానికి హోటళ్లు, మద్యం దుకాణాలు, బార్లు, ఇతర వాణిజ్య సంస్థలు మూసివేయాలి. జిల్లా వ్యాప్తంగా ముఖ్య పట్టణాలు, ప్రధాన రహదారులపై ప్రత్యేక పోలీస్ బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించబడతాయి. డిసెంబర్ 31 రాత్రి జనవరి 1 తేదీల్లో జిల్లా అంతటా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా డీజేలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం, శబ్ద కాలుష్యం, అశ్లీల నృత్యాలు పూర్తిగా నిషేధించబడ్డాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయబడతాయి. ప్రైవేట్ ప్రదేశాల్లో జరిగే కార్యక్రమాలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి. డిసెంబర్ 31 రాత్రి 9:00 గంటల నుండి జనవరి 1 ఉదయం 4:00 గంటల వరకు తిరుపతి నగరంలోని గరుడ వారధిపై వాహనాల అనుమతి నిరాకరించబడింది. జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ తెలిపారు.